

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO



ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాద్ - గురువారం - 31-7-1986 - సంపుటం: 73 - సంచిక 118 - పుటలు: 8 - వెల: 70 పైసలు - ★ HYDERABAD EDITION

కృష్ణా-గోదావరి బేసిన్‌లో పెద్దగా చమురు నిక్షేపాలు

న్యూఢిల్లీ, జూలై 30:

కృష్ణా-గోదావరి బేసిన్‌లో విజయవాడకు 60 కి. మీ. దూరంలో గల కైకలూరు వద్ద చమురు నిక్షేపాలు కనుగొన్నట్లు పరిశ్రమలు, పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ నారాయణ దత్‌తివారీ లోక్‌సభలో తెలిపారు.

కైకలూరులోని మూడవనెంబరు బావి, కృష్ణా-గోదావరి బేసిన్‌లో బూభాగంపై చమురు లభ్యమైన మొదటిబావి అని, ఇంతవరకు ఈ బేసిన్‌లో భూమిపైన 17 బావులు త్రవ్వారని, వాటిలో 8 బావులలో చమురు లభ్యమైందని శ్రీ తివారీ ఒక ప్రకటనలో తెల్పారు.

మూడవ బావిలో చమురు ఎక్కువగా లేకపోయినా బేసిన్‌లోచమురుఎక్కువగా ఊరేశక్తి పెడుగుతుంది కాబట్టి దీనికి ప్రాధాన్యత ఉన్నదని ఆయన చెప్పారు.

పరీక్షలు జరిపినప్పుడు యీ బావిలో 1960 మీటర్ల లోతున నున్నవరాతి ప్రాంతంలో చమురు ఉన్న సూచనలు లభించాయని మంత్రి తెలిపారు.

మంత్రి శ్రీ తివారీ రాజ్యసభలోకూడా యిదే విధంగా ప్రకటన చేశారు.

ఆయన తన ప్రకటనపై వివరణలు యిస్తూ కృష్ణా-గోదావరి బేసిన్‌లో పెద్ద మొత్తంలో చమురు నిక్షేపాలు లభించినట్లు ప్రకటన చేసినప్పుడు అన్ని పక్షాలవారు హర్షధ్వానాలు చేశారు. మంచి వార్తను తెలిపినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

సత్యుల శుభాకాంక్షలను ఒ.ఎన్.జి.సి. కార్మికులకు తెలియజేస్తానని మంత్రి శ్రీ తివారి అన్నారు. దేశంలో చమురు ఉత్పత్తిని పెంచేందుకు ఒ.ఎన్.జి.సి. కార్మికులు రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారన్నారు.

కైకలూరువద్ద మూడవనంబరు బావిలో రోజుకు 30 టన్నులు లేదా 220 పీపాల చమురు లభిస్తోందని మంత్రి శ్రీ తివారీ చెప్పారు. అక్కడ తదుపరి పరీక్షలుకూడా జరుగుతున్నాయని, అవసరమైన సహాయం మంతా చేస్తున్నామని అన్నారు.

కృష్ణా-గోదావరి బేసిన్‌లో మొదట బావి తవ్వినప్పుడు అక్కడ సహజవాయు నిక్షేపాలున్న సూచనలు కనిపించాయని. రెండవ బావిలో ఏమీ కనిపించలేదనీ, మూడవ బావిలో చమురు ప్రవాహం పెద్దగా లేకపోయినప్పటికీ బేసిన్‌లో చమురు నిక్షేపాలు ఎక్కువగా వున్నట్లు సూచిస్తుందని, గనుక యీ బావిలో కనిపించిన చమురును ముఖ్యమైనదిగా భావిస్తున్నామని మంత్రి శ్రీ తివారీ వివరించాడు.

ప్రస్తుతము కృష్ణా-గోదావరి బేసిన్‌లో ఐదు రిగ్గులు పనిచేస్తున్నాయన్నారు.

పార్లమెంటులో మంత్రి ప్రకటన

1.90 బియ్యం రు.2కుఅమ్మకం

రాజీవ్ విమర్శ

న్యూఢిల్లీ, జూలై 30:

గిరిజన ప్రాంతాలలో సబ్సిడీ రేట్లకు బియ్యం సప్లయ్ చేయాలని తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు ప్రధాని రాజీవ్ గాంధీ లోక్‌సభలో తెల్పారు. అయితే వాణ్ణ తప్పై భరాన్ని వడి ఉంటుందని ఆయన చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన జోక్యం చేసుకుని దురదృష్టవశాత్తు కొన్ని రాష్ట్రాలు కేంద్రం తమకు కెజి. రు 1.90కి సప్లయ్ చేసిన బియ్యాన్ని రెండు రూపాయలకు అమ్ముతున్నాయని చెప్పారు. అయితే ఈ రాష్ట్రాలు ఏవో ఆయన పేర్లు పెట్టి చెప్పలేదు.

తాను గిరిజన ప్రాంతాలలో పర్యటించి వచ్చాక ప్రభుత్వం గోధుమను కేజి రు.1.50లకి అమ్మే కార్యక్రమాన్ని తలపెట్టిందని ప్రధాని తెల్పారు. గిరిజనులు నిరుపేదలని. వారికి చౌకగా బియ్యం సప్లయ్ చేయాలనుకుంటున్నామని ఆయన చెప్పారు.

గిరిజనులకోసంగోలు శక్తినిపెంచడానికి జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం వంటి ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయబడుతున్నట్లు శ్రీ గాంధీ శ్రీ కిషోర్ చంద్రదేవ్ ప్రశ్నకు సమాధానంగా తెల్పారు. తాను గిరిజన ప్రాంతాలలో కొన్నిటిని సందర్శించినప్పుడు గిరిజనులకు ఆహారపదార్థాలు విజంగా అందట్లు తెలుసుకున్నామని ఆయన చెప్పారు.

జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం, ఇతర కార్యక్రమాల క్రింద ఇంచుమించు పరిమితి అంటూ లేకుండా తగ్గింపు దరలకు గోధుమలు, బియ్యం అందజేస్తున్నామని ఆయన తెల్పారు.

గిరిజన ప్రాంతాలలో కిలో రు 1.50 లకు గోధుమలు, సప్లయ్ చేయబడుతున్నాయని, బియ్యం విషయానికి వస్తే బియ్యం రకాలను బట్టి ధరలు మారతాయని ఆయన చెప్పారు.

11 నుంచి విద్యుత్ సిబ్బంది సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 30

విద్యుత్తుబిల్లుల వసూలుసహా కొన్ని ప్రధానమైన పనులు ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తున్న బోర్డు వైఖరికి నిరసనగా విజయవాడ సర్కిల్‌లో ఆగస్టు 11నుంచి నిరవధికసమ్మె చేయాలని విద్యుత్తు సిబ్బంది సంఘాల ఐక్య కార్యాచరణ సమితి నిర్ణయించింది.

1104-327 నెంబరులో ఉన్న విద్యుత్ సిబ్బంది సంఘాలు రెండూ విజయవాడ సమీపంలో (కృష్ణా, గుంటూరు జిల్లాలు) ఐక్య కార్యాచరణ సమితిని ఏర్పాటు చేసుకొన్నాయి.

5వేలమంది కార్మికులుసమ్మెలో పాల్గొంటారని రెండు సంఘాలకు చెందిన కన్వీనర్లు (శ్రీ జి.సత్యనారాయణ శ్రీ ఎస్. శోభనాద్రి బుధవారం పత్రికా విలేఖరులకి తెలియజేశారు.

విజయవాడలో సంబాడీపేట, గాంధీనగరం, పవర్‌హౌస్, విద్యాధరపురం వసూలు కేంద్రాల పరిధీలోని దాదాపు 30 వేల సర్వీసుల బిల్లుల వసూలు బాధ్యతను బోర్డు రెండు ప్రైవేటు సంస్థలకు అగస్టు 1 నుంచి అప్పగించనున్నట్లు ఇంతకుముందే వార్తలు వచ్చాయి. ప్రైవేటు వ్యక్తులకు రికార్డులు స్వాధీనం చేయబోమనీ. 1 నుంచి బిల్లుల వసూలు కేంద్రాల వద్ద దరణా చేస్తామని వైకన్వీనర్లు తెలియజేశారు.

పెరిగిన పని భారానికి తగినట్లుగా సిబ్బందిని పెంచకుండా, ప్రైవేటు కార్మిక వ్యతిరేక ధోరణులకు పాల్పడుతున్న బోర్డు వైఖరివలన సమ్మె తప్పని సరి అవుతున్నదని ప్రైవేటు నాయకులు చెప్పారు.

ఈ సర్కిల్‌లో ఏటా 40వేల సర్వీసులు అదనంగా కనెక్షన్లు ఇవ్వబడుతున్నాయనీ అదనపు సిబ్బంది పంజూరు గాకపోవడంతో సిబ్బందిపై భారం పెరగడమే గాక, వినియోగదారులు కూడా అసౌకర్యానికి గురౌతున్నారని అమలులో ఉన్న నిబంధనల ప్రకారం 85-86 నాటికి మొత్తం 700 అదనపు పోస్టులు మంజూరు కావలసి ఉన్నదని వారు పేర్కొన్నారు.

సబ్-స్టేషన్లలో సిబ్బందిని తగ్గించి వేకారనీ, ట్రాన్స్‌ఫార్మర్లను ప్రయివేటు కంట్రాక్టర్లకు సంస్థల చేత మరమ్మతు చేయిస్తున్నారనీ, దానివలన వాటి నాణ్యత ప్రమాణాల మేరకు ఉండటం లేదని వారు చెప్పారు.

గతంలో బోర్డు అమోదించిన అంశాలను కూడా అమలు చేయడం లేదని వారు అన్నారు.

ఓట్లల్ల వసూలు ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని మార్గం సహించేది లేదని వారు స్పష్టం చేశారు.

బరద్వాజ్ అబద్ధాల కోరు : హెగ్డే

న్యూఢిల్లీ, జూలై 30:

కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి శ్రీ భరద్వాజ్ అబద్ధాలకోరని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డె అన్నారు.

న్యాయమూర్తుల నియామకంలో తాను పక్షపాతం, కులవివక్ష చూపానని శ్రీ భరద్వాజ్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించమని విలేఖరులు కోరగా శ్రీ హెగ్డే పైవిధంగా చెప్పారు.

ఈ విషయం తిరిగి ప్రస్తావించటం అసహ్యంగావుందని ఆయన అన్నారు. "కర్నాటక ఆడ్వకేట్ జనరల్ శ్రీ సంతోష్ హెగ్డే తనకు సోదరుడు అవుతాడని శ్రీ భరద్వాజ్ చెప్పటంలోనే ఆయన మాటలలో ఎంత సత్యంవుందో తెలుస్తోంది. అని శ్రీ హెగ్డే చెప్పారు.

శ్రీ సంతోష్ హెగ్డే మాజీ లోక్‌సభ స్పీకర్ శ్రీ కె. ఎస్. హెగ్డే కుమారుడు. ఆయన తన కుటుంబానికి గాని, కులానికి గాని చెందిన వారు కారని శ్రీ హెగ్డే వివరించాడు.

జూన్ 27న భారతీయ న్యాయవాద సంఘాల సభ్యులతో కొన్ని విషయాలు ప్రస్తావించానని, అయితే ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణలు చేయలేదని శ్రీ హెగ్డే అన్నారు.

ఆయన ప్రధానికి వ్రాసిన లేఖలో న్యాయ వ్యవస్థపై అలాటి దాడి జవహర్లాల్ నెహ్రూ హయాంలో జరిగిపుంటే ఆ మంత్రిని సాగనంపేవారని అన్నాడు. శ్రీరాజీవ్‌ఆ లేఖకు యిచ్చినసమాధానంలో న్యాయమూర్తుల నియామకంలో కేంద్రం విధానాన్ని శ్రీ హెగ్డే విమర్శించినప్పుడు శ్రీ భరద్వాజ్ సమర్థించవలసి వచ్చిందని అన్నాడు.

కేంద్ర న్యాయమంత్రి శ్రీ ఎ. కె. సేన్‌కు వ్రాసిన లేఖలోరాష్ట్ర ప్రభుత్వం జడ్జీలుగా నిపార్సుచేసిన వ్యక్తులలో ఎవరు మంత్రుల బందువులో తెలపాలని కోరాలనీ, ఇంతవరకూ దానికి సమాధానం లేదని ఆయన అన్నాడు. నిపార్సు చేసిన వారిలో కొందరు మంత్రుల బంధువులున్నారని శ్రీ భరద్వాజ్ ఆరోపించిన విషయం తెలిసినదే.

అంతేకాక న్యాయవ్యవస్థను లోబరుచుకోవటానికి తాను న్యాయవాద సంఘాలవారికి విందు చేశానని శ్రీ భరద్వాజ్ ఆరోపించారని శ్రీ హెగ్డే తెలిపాడు. శ్రీ భరద్వాజ్ విందుకు హాజరైన తరువాత తాను హాజరు కాలేదని ఖండించారని శ్రీ హెగ్డే తెలిపాడు.

కాంగ్రెస్ (ఐ) నాయకులు తన ప్రభుత్వాన్నికాని, కాంగ్రెసేతర ప్రభుత్వాలనుకానీ విమర్శించటానికి తాను వ్యతిరేకిని కానని ఆయన అన్నాడు. అయితే కేంద్రమంత్రులనుఅధికార పర్యటనలకు వచ్చి రాష్ట్రప్రభుత్వాలపై దాడి చేయటానికి వేదికలను దుర్వినియోగం చేయరాదని శ్రీ హెగ్డే అన్నాడు.

డార్జిలింగ్ అల్లర్లు : మరొకరి మృతి

డార్జిలింగ్, జూలై 30

సాదర్ సబ్ డివిజన్‌లోని తాంక్వర్ తేయాకు తోటల వద్ద, గోర్ఖా జాతీయ విమోచన ప్రంట్ కార్యకర్తలకూ, తేయాకు కార్మికులకూ మధ్య జరిగిన ఘర్షణలలో ఒకడు మరణించాడు. పది మంది గాయపడ్డారు.

భద్రత దళాలను ఘర్షణ జరిగిన ప్రాంతానికి తరలించారు.

విశాఖలో గట్టి నిఘా

విశాఖపట్నం, జూలై 30

వైర్‌లెస్‌సెట్లను అమర్చిన నాలుగు పోలీసువాహనాలను విశాఖపట్నంలో నిఘా నిమిత్తం కేటాయించినట్లు అర్బన్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్.వి. రామచంద్రయ్య తెలియచేశారు.

సామాన్య ప్రజానీకానికి అందుబాటులో వుండే విధంగా 100, 65454 69301 టెలిఫోన్ నంబర్లతో ఒక కంట్రోల్ రూమ్‌ను కూడా ప్రారంభించినట్లు ఆయనచెప్పారు.

రజనీష్ మళ్ళీ బొంబాయిలో ప్రత్యక్షం

బొంబాయి, జూలై 30:

ఆచార్య రజనీష్ ప్రత్యేక జెట్ విమానంలో ఇద్దరు శిష్యురాండ్రతో కలిసి ఈ రోజు ఉదయం ఇక్కడికి వచ్చాడు. ఆయన లిస్బన్ నుండి న్యూయార్క్‌లోని లార్నాకా మీదుగా వచ్చాడు.

ఆయన అనుమతిచ్చిన దుస్తులు ధరించాడు. తలకు పట్టా ఉన్నది. చేతికి వజ్రాలు పొదిగిన వాచీ పెట్టుకున్నాడు.

ఆయన తనతోపాటు నాలుగు టన్నుల సామానులుతెచ్చుకున్నాడు. వాటిలోఎయిర్ కండిషనర్లు, ఫర్నిచర్, మిని రిఫ్రిజిరేటర్లు, ఇతర సామానులు ఉన్నాయి.

ఆయనకు స్వాగతంఇవ్వడానికి ఇద్దరు శిష్యులు మాత్రమే వచ్చారు.

రజనీష్ బలహీనంగా కనిపించాడు. వెన్ను నొప్పితో బాధపడుతున్నందున ఆయనను చక్రాల కుర్చీలో కస్టమ్స్ హాలులోకి తీసుకుని వెళ్ళారు.

ఆయన విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ తాను ఇక్కడ రెండు మూడు నెలలు ఉంటానని, బహుశా పూనెకు కూడా వెళ్ళవచ్చునని చెప్పాడు. ఆయన తన మొదటి ఆశ్రమాన్ని పూనెలో ఏర్పాటుచేశాడు.

కస్టమ్స్ తనిఖీ నుండి 40 నిముషాలు తరువాత బయటపడిన శ్రీ రజనీష్ చాలా కోపంగా కనిపించాడు, 'ఈ దేశంలో మంచికి స్థానం వున్నట్లు లేదు. భారతీయుడి కూడా పర్యాటకునిలా వ్యవహరిస్తున్నారు. అని ఆయన అన్నాడు.

అక్కడనుండి శ్రీ రజనీష్ ఆయనతో వచ్చిన యిద్దరు శిష్యులలో ఒకరు నీలం దల్ మెర్సిడిస్ కారులో జుహూ వద్ద వున్న ఒక శిష్యుని యింటికి వెళ్ళారు.

ఆచార్య రజనీష్ వద్దకు 50 వేలు ఖరీదైన 'రోలెక్స్ వాచ్' వుందని తన శిష్యులలో ఒకరుదానిని తనకు "అరువు" యిచ్చారని ఆయన చెప్పారని కస్టమ్స్ అధికారులు తెలిపారు.

రజనీష్‌తో వచ్చిన మరొక శిష్యురాలు హేమలతా హెస్రీడెన్ కస్టమ్స్ తనిఖీ పూర్తి కాకుండానే వారి కోసం వేచి ఉన్న శిష్యులు మెర్సిడీస్ కారు వెంట వెళ్ళిపోయారు.

శ్రీ రజనీష్ శిష్యుడు, కాంట్రాక్టర్ శ్రీ రాజన్‌మాన్‌చందా యింటివద్ద అభిమానుంగుంపు ఏదీలేదు. ఆయనకు కొద్ది మంది మాత్రమే స్వాగతం పలికారు. విమానాశ్రయంలో చక్రాల కుర్చీలో నడయాడిన శ్రీ రజనీష్ శిష్యుని యింటి మెట్లు సునాయాసంగా ఎక్కి మొదటి అంతస్థుకు చేరుకున్నాడు. విలేఖరులెవ్వరినీ యింటిలోనికి రానీయలేదు.

అవతల పార్టీ వాళ్ళను కొట్టకుండా, తిట్టకుండా నిగ్రహంగా వుండటం కోసం అట్లా చేతులు, నోరు కట్టేసుకున్నా!

తుంగభద్ర ఎగువ కాల్వకు పెద్దగండి

బళ్లారి, జూలై 30:

తుంగభద్ర ఎగువకాల్వ కుడిగట్టుకు ఇక్కడికి 15 కిలోమీటర్లలోని తోరంగల్ వద్ద పెద్ద గండిపడింది. ఫలితంగా కొద్ది ఎకరాల పొద్దు తిరుగుడు పైదున్నపొలంలకి నీళ్ళు వచ్చాయి. గంతకల్-హోస్పేట్ సెక్షన్‌లో రైలు మార్గం దగ్గరకు కూడా నీళ్ళు వచ్చాయి.

తుంగభద్రదోర్డు ఉన్నతస్థాయి ఇంజనీర్లు కాల్వకు గండిపడినచోటికి వెళ్లారు. కాల్వలోకి వదిలే నీటి పరిమాణాన్ని తగ్గించాడు.

ముఖ్యమంత్రిఇంటిముందు మత్స్య కార్మికుల ధర్నా

హైదరాబాద్, జూలై 30:

మత్స్య పారిశ్రామికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యవైఖరికి నిరసనగా గురువారం ఉదయం ముఖ్యమంత్రి నివాసం ముందు ధర్నా చేయాలని నిర్ణయించుకున్నట్లు రాష్ట్ర పారిశ్రామికుల కార్యాచరణ సమితి అధ్యక్షులు శ్రీ కె.క్రిష్ణ నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

అంతేగాక వచ్చేనెల 3వతేదీనుండి రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నా జరపడంతో పాటూ 'రాస్తారోకో' ఉద్యమాన్ని చేపట్టాలని కూడా సంకల్పించినట్లు ఆయన చెప్పారు.

ఆగస్టు 15వరకు హెల్మెట్లు గడువు పొడిగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 30

జంటనగరాలలో మోటారు వాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్లు ధరించాలనే ఉత్తర్వును పోలీసులు ఆగస్టు15వ తేదీవరకు పొడిగించడంతో మోటారు వాహనాలవారికి కొంత ఊరట కలిగింది.

60సిసిలకు మించి హార్సు పవర్‌గల రెండుచక్రాల మోటారు వాహనాలునడిపే వారంతా ఆగస్టు 1వ తేదీనుండి తప్పక హెల్మెట్లు ధరించాలని పోలీసులు గతంలో ఉత్తర్వు జారీచేశారు. ఈ గడువును ఆగస్ట్ 15వరకు పొడిగించడం జరిగింది.

పోలీసులు జారీ చేసిన ఉత్తర్వులో హెల్మెట్లు బి.ఎస్.బి. మార్కు కలిగి ఉండాలని పేర్కొనడంతో అటువంటి హెల్మెట్లు తయారుచేసే కంపెనీలు రెండే కావడంతో వాటికి గిరాకి పెరగడంతో వ్యాపారస్తులు తమ ఇష్టంవచ్చిన ధరలకు అమ్ముతున్నారు.

ఇది వరకే అనేక మంది మోటారు వాహనాల యజమానులు రకరకాల హెల్మెట్లు కొనుగోలు చేశారు. అవి బి.ఎస్.బి. మార్కువికాక పోవడంతో వాటిని అమ్మలేక. కొత్తవి కొనలేక అలాంటి వారు నానాబాధలుపడుతున్నారు.

బంగాళాఖాతంలో వాయుగుండం

విశాఖపట్నం, జూలై 30

బంగాళాఖాతంలో ఆంధ్ర కోస్తాకు ఉత్తరంగా ఒరిస్సా కోస్తాకు దక్షిణంగా వాయుగుండం ఏర్పడింది. వరికంగా వచ్చే 48 గంటలలో కోస్తా ఆంధ్రలో వర్షాలు పడవచ్చు.

వాతావరణం

గరిష్టఉష్ణోగ్రత 87.8 డిగ్రీలు
కనిష్టఉష్ణోగ్రత 69.8 డిగ్రీలు
గాలిలో తేమ 77 శాతం

ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 30:

వెనుకబడిన తరగతులకు పెంచిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమాన్ని చల్లార్చడానికి ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉద్యోగాలలో, విద్యా సంస్థలలో 10 నుంచి 15 శాతం వరకు రిజర్వేషన్లను ప్రకటించడానికి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తున్నది.

ఈ విషయం చర్చించి తుదినిర్ణయం తీసుకొనేందుకు వీలుగా రేపు ఉదయం 7 గంటలకు ఆయన ప్రత్యేకంగా మంత్రి వర్గ సమావేశాన్ని కూడా ఏర్పాటుచేశారు. రేపు శాసనసభలో ముసలీధరరావు కమీషన్ నివేదికపై చర్చ జరుగుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి ఈమేరకు ప్రకటన చేయవచ్చునని తెలిసింది.

ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా రిజర్వేషనులు ప్రకటించే విషయంలో ఒక నిర్ణయానికి రావడానికి ముందు గత నాలుగైదు రోజులనుంచి ముఖ్యమంత్రి కొందరు మంత్రులతోనూ న్యాయశాఖతోనూ సంప్రదింపులు కూడా జరిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ప్రకటిస్తే ఎటువంటి పేచీలు తలెత్తకుండానికి ఆస్కారం ఉండదని చర్యలలో అందరు ఏకాభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

ఇదిలా ఉండగా వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు వర్తించేందుకు విధించిన ఆదాయం పరిమితిని 12 వేల నుంచి 42 వేలకు పెంచాలని అధికార పార్టీలో వెనుకబడిన తరగతులు నాయకులు. కొనగ సభ్యులు ముఖ్యమంత్రిని కోరుతున్నారు దాని ఆయన అందుకు సుముఖత వ్యక్తంచేయక 12 వేల పరిమితి కొనసాగవలసిందేనని అంటున్నట్లు తెలుస్తున్నది

12వేల పరిమితి విధించినందువల్ల పట్టణాలలో హ్యూను ఉద్యోగాలు చేస్తున్న వారికిసైతం రిజర్వేషన్‌లు అందుబాటులోకి రావడంలేదని అందువల్లనే రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమాన్ని ఎదుర్కొడానికి బి.సి.లు ముందుకు రావశంలేదని అధికార పార్టీలోని వెనుకబడిన తరగతుల శాసనసభ్యులు అభిప్రాయపడుతున్నారు.

ఆంధ్ర ఎం. పి.ల వాకౌట్

న్యూఢిల్లీ, జూలై 30:

కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ బి.శంకరానంద్ గది నుంచి 30 మంది తెలుగుదేశం యం. పి. లు బుధవారంనాడు బయటకు వాకౌట్ చేశారు. శ్రీ శంకరానంద్ తమతో అవమానకారంగా ప్రవర్తించారని తె. దే. పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ పి. ఉపేంద్ర అన్నారని శ్రీ ఉపేంద్ర అతర్వాత విలేఖరులకు చెప్పారు.

తెలుగుగంగప్రాజెక్టు అమోదానికి తాము నేరుగా ప్రధానికి విజ్ఞప్తి చేయడం ఇష్టం లేకనే శ్రీ శంకరానంద్ ఇలా ప్రవర్తించారని, "ప్రధానితో మాట్లాడారు గదా! ఆయన నన్ను అదేశిస్తే ఆ యన నిర్ణయాన్ని సారంనడుచుకుంటా"ననిమంత్రి అన్నారని శ్రీ ఉపేంద్ర విలేఖరులకు చెప్పారు.

తాము బయటకు వస్తుండగా కూడా శ్రీ శంకరానంద కొన్ని మాటలు అన్నారని "ఇదీ మీ సంస్కృతి నేను సహించి ఊరుకుంటున్నాను. ఇక ఈకథకు ఇంతటితో స్వస్తి" అన్నారని శ్రీ ఉపేంద్ర విలేఖరులకు చెప్పారు.

తాము బయటకు వస్తుండగా కూడా శ్రీ శంకరానంద కొన్ని మాటలు అన్నారని "ఇదీ మీ సంస్కృతి నేను సహించి ఊరుకుంటున్నాను. ఇక ఈకథకు ఇంతటితో స్వస్తి" అన్నారని శ్రీ ఉపేంద్ర విలేఖరులకు చెప్పారు.

నారాయణగూడాలోని న్యూసైన్స్ కాలేజి వద్ద నిరాహార దీక్ష చేస్తున్న కాలేజి విద్యార్థులు

పికెటింగ్‌లు, ప్రదర్శనలు; వరంగల్ బంద్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 30:

రిజర్వేషన్ల పెంపుదల పట్ల నిరసన వ్యక్తంచేస్తూ ఇవాళ కూడా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థినీ, విద్యార్థుల పాఠశాలలను, కళాశాలలను బహిష్కరించారు. కొన్ని ప్రాంతాలలో పికెటింగ్‌లు కూడా జరిగినట్లు వార్తలందాయి. కాగా వరంగల్ బంద్ పూర్తిగా జయప్రదమయింది.

నగరంలోని విద్యాసంస్థలన్నీ ఇవాళ మూతపడినప్పటికీ విద్యా సంస్థల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులు సవరించిన రిజర్వేషన్ల పెంపుదలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఇది ఇలా వుండగా సుమారు రెండువందల మంది విద్యార్థినీ విద్యార్థులు ఊరేగింపుగా వెళ్ళి సాంకేతిక విద్యాశాఖ బోర్డు డైరెక్టర్‌కు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. పాలిటెక్నిక్ పరీక్షలను వాయిదా వేయమని వారు డైరెక్టర్‌ను కోరారు.

సుమారు 150 మంది సవసంఘర్షణ సమితి కార్యకర్తలు సచివాలయంవద్ద గుమిగూడి రిజర్వేషన్ పెంపుదలను వ్యతిరేకిస్తూ నినాదాలుచేసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్‌కుమార్‌కు విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

ఉదయమే కొందరు సమితి కార్యకర్తలు రెడ్‌హిల్స్, విద్యానగర్‌లలో రెండు బస్సుల టైర్లు మంచి గాలిని తీసివేశారు.

వరంగల్ అంతటా బంద్

నవ సంఘర్షణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఇవాళ వరంగల్ అంతటా బంద్ ప్రశాంతంగా జరిగింది, ఈ సందర్భంగా ఉదయం నుంచి బస్సులు నడవలేదు. దుకాణాలుమామిని హోళ్ళు పూర్తిగా మూతపడినా యి వ్యాపారులు మాత్రం పాక్షికంగా పనిచేసి. నప్పటికీ అక్కడ సిబ్బంది మాత్రం చేతిలో పనిలేక పోవటం వల్ల బాగా కూర్చున్నారు.

వరంగల్లులో ఆర్టీసీ బస్సులమీద రాళ్లు వేసిన 15 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. మొత్తం ఎనిమిది బస్సులు దెబ్బతిన్నాయి. ఆర్టీసీ పట్టణ, జిల్లా బస్సులను ఉపసంహరించింది.

ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులో రద్దీ తగ్గింది

జూనియర్ డాక్టర్లంతా ఆందోళన కార్యక్రమంలో పాల్గొనటం వల్ల గాంధీ ఉస్మానియా ఆసుపత్రుల్లో జనసమ్మర్దం చాలా వరకు తగ్గి పోయింది.

అత్యవసరమైన కేసులను పరీక్షించటానికి మాత్రమే అక్కడ క్యాజువాలిటీ వార్డులు పని చేస్తున్నాయి.

ఆదాయపరిమితిని పెంచాలి

వెనుకబడిన తరగతులకు హెచ్చించిన 44 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు జరపాలనీ. ఆదాయపరిమితిని రు. 12 వేల నుండి రు. 24వేలకు పెంచాలని ఆంధ్ర ప్రదేశ్ రజక అభివృద్ధిసంస్థ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర రజక అభివృద్ధిసంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎం. అంజయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ బెల్లంకొండ కోటేశ్వరరావు ముఖ్యమంత్రి శ్రీ రామారావును కలుసుకొని, స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతులకు ఇచ్చిన 20 శాతం రిజర్వేషన్లను 44 శాతానికి పెంచాలని కోరారు.

ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని పైనాయకులు ముఖ్యమంత్రిని కోరారు.

రాష్ట్ర రజక సహకార సంఘం సమాఖ్య ద్వారా సోడా యూష్ ఫాక్టరీ నిర్మాణానికి సమాఖ్యకు కోటి రూపాయలు, రాష్ట్ర ఆర్థిక వహాయ సంస్థ, కేంద్ర ఆర్థిక సంస్థ ద్వారా రు. 12 కోట్లు మంజూరు చేయించాలని వారు కోరారు.

రజకులు వృత్తి చేసుకొనేందుకు చెరువుల కేటాయింపునకు గతంలో ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వు పక్షమంగా లేనందున, అ జి.ఓ.లలోని లోపాలను సవరించి రజక అభివృద్ధి సంస్థలకు సర్వహక్కులతో చెరువులకు పట్టాలు ఇవ్వాలని వారు ముఖ్యమంత్రికి విన్నవించారు.

రజకుల న్యాయమైన కోర్కెలను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీఇచ్చినట్లు శ్రీ అంజయ్య, శ్రీ కోటేశ్వరరావు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

గోదావరి జలాలు. మహారాష్ట్ర పథకాలు

బొంబాయి, జూలై 30:

గోదావరి జిల్లాలోని తమ సేద్యపు నీటి వనరుల నాటా అయిన 1089 ఎం. సి. లలో 828 టి.ఎం.సి జలాలను వినియోగించుకోవడానికి మహారాష్ట్ర ప్రభుత్వం సేద్యపునీళ్ళకాలను నిర్మించేస్తున్నది.

నీటిపారుదల మంత్రి శ్రీ అన్నా సాహెబ్ నేడీ విషయాన్ని శాసన మండలిలో తెలియచేశారు. మిగిలిన జలాలను వినియోగించుకోవడానికి 1990 లోగా ఎత్తకాలు హూర్తికాగలవని ఆయన చెప్పారు.

బొంబాయి ప్రేలుడులో దుఆఫ్రికా మంత్రి మృతి

జోహాన్స్‌బర్గ్, జూలై 30

కారులో బాంబుప్రేలి దక్షిణాఫ్రికా దేశీయాంగశాఖమంత్రి చనిపోయాడు

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

1986 సెప్టెంబరు చివరిలో ముద్రించబడే హైదరాబాద్ డివిజన్, మహబూబ్ నగర్, డివిజన్ నిజామాబాద్ డివిజన్, సంగారెడ్డి డివిజన్ మరియు హైదరాబాద్ ఏరియాలకు చెందిన టెలిఫోన్ డైరెక్టరీ (ఇంగ్లీషు)ల యందు ప్రచురించుటకు ప్రకటనలు (Advertisements) కోరబడుచున్నవి.

టారిఫ్ రేట్లు యీ క్రింద యివ్వబడినవి.

1) బొటుసైడ్ ఫ్రంటు కవర్ రు. 4500/-(రసీద బేసిక్ రేట్లు)
2) బొటుసైడ్ బ్యాక్ కవర్ రు. 3000/- ..
3) ఇన్‌సైడ్ ఫ్రంటు&బ్యాక్ కవర్ రు. 2250/- ..
4) పావుపేజీకి అనగా 4 సె.మీ. కాలమ్‌నకు మించనంతా వుండే క్లాసిఫైడ్ ప్రకటనలకు రు. 180/-
5) (ఎ) స్పెసిఫైడ్ గ్రూప్ ఎంట్రీలు లైనుకు రు. 25/-లు చొప్పున
(బి) స్పెసిఫైడ్ గ్రూప్ ఎంట్రీలు లైనుకు రు. 40/-లు చొప్పున

పైన క్రమసంఖ్య 1, 2 & 3 లకు ఎదురుగా యివ్వబడినవి మాత్రమే బేసిక్ రేట్లు. హెచ్చు ఆధరునకు స్థలం కేటాయించబడును. అయితలంకు తమ అత్యధిక ఆధరుతో కోటుచేసిన రేట్లు నీలుపేసిన కవర్లలో 15-8-86 నాడు లేదా అంతకు ముందుగా పంపవలెను.

పూర్తి వివరాలు డైరెక్టర్, టెలికామ్, హైదరాబాద్ ఏరియా, నికిందరాబాద్-500 003 వారి కార్యాలయంలోని శ్రీ జి. వెంకటేశ్వర్లు అసిస్టెంటు డైరెక్టర్ (జనరల్) వారి నుండి పోస్టు ద్వారా లేదా ఏ పనిరోజునైనా ఉ 9-30 గం.ల నుండి మ. 5-30 గం.ల మధ్య స్వయంగా పొందవచ్చును

davp 711 (337) 86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

గవర్నమెంట్ మెమో నం. 826/
పి. ఆర్.II-2/86-1 డిపార్టుమెంట్
తేది : 11.6-86

ఆంధ్రప్రదేశ్ భూ సేకరణ చట్టము 6 వ సెక్షన్ ప్రకారము ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన భూములు విస్తీర్ణము ఎ. 2-09 గుం. ప్రజా ప్రయోజనము కై అనగా 33/11 కె. వి. సబ్ స్టేషన్ కొరకు కావలసియున్నదని భూ సేకరణ చట్టము 6 వ సెక్షన్ క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యిందు మూలముగా దాఖీగా ప్రకటించ దలచినది.

సదరు చట్టముయొక్క 3వ మరియు 7వ సెక్షను క్రింద సబ్ కలెక్టర్ గద్వాల్ వారిని కలెక్టరువారి విధులను నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరు గారు నియమించినారు. సదరు చట్టము యొక్క 17 వ సెక్షన్‌లోని సబ్‌సెక్షన్ (1) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారు సదరు చట్టము యొక్క 9(1) సెక్షన్ నందు ఉదహరించిన నోటీసు ప్రచురించిన తేది నుండి 15 రోజుల తర్వాత సదరు భూములను స్వాధీన పరచుకో వచ్చునని అదేశించినారు.

సదరు భూములయొక్క నమూనా పటము సబ్ కలెక్టరు గద్వాల్ వారి కార్యాలయమునందు పనివేళలు యందు ఎప్పుడయినను పరిశీలన నిమిత్తము ఉంచబడినదైనది.

షెడ్యూలు

జిల్లా: మహబూబ్‌నగర్ మండలము: ఇటిక్యాల గ్రామము: కోదండాపూర్

స సం	భూమి పట్టాదారునిపేరు/అనుభవదారునిపేరు		భూమివిస్తీర్ణము
ఖుష్కి పట్టా స. నెం. 242/2	1) నాగమ్మ w/o కిష్టారెడ్డి 2) రాంరెడ్డి S/o అయ్యపురెడ్డి		ఎ గుం. 2-09

(సం) ఆర్.పి.జె. రాజారావ్,
ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి

తెలుగు సమాచారం CIPR No. 2444/Ad I/C2/86

Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియజేసిన సామగ్రిని సరఫరా చేయుటకు ప్రతిదావికి ఎదురుగా చూపిన తేదీలలో ఉ. 11 గం. లేదా అంతకుముందుగా టేరుపట్లు యీ క్రింది సంతకముదారునిచే నీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి, సదరు టెండర్లు అదేరోజున ఉ. 11 గం.లకు గాని లేదా అటు తర్వాతగాని హాజరైన టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	స్పెసిఫికేషన్ నెం.	సామగ్రి వివరణ	పరిమాణం	ప్రతి స్పెసిఫికేషన్ ఖరీదు రు. పై	అందుకోబడు మరియు తెరువబడే అఖరు తేది
1	2	3	4	5	6
1)	18/86	పబ్లెర్సిబుల్ పంప్‌సెట్లు	6సంఖ్యలు	10-45	26.8-86
2)	19/86	కాస్ట్ ఐరన్ పైపులు	80 ,,	10-45	-డిటో-
3)	20/86	జి.ఐ. బార్బెడ్ వైర్	3మె.టన్నులు	10-45	-డిటో-
4)	21/86	ఎం. వి. లాంపులు మరియు ఎం. వి. లాంప్ ఫిట్టింగులు	50సంఖ్యలు	10-45	-డిటో-
5)	22/86	ట్లాంపులు&కనెక్టర్లు	లాటు	10-45	-డిటో-
6)	23/86	నివో మీటర్లు	12సంఖ్యలు	10-45	-డిటో-
7)	24/86	డిస్టిల్డ్‌వాటర్ ప్లాంట్సు	5సంఖ్యలు	10-45	-డిటో-

టెండర్ స్పెసిఫికేషన్ ఖరీదును అకౌంట్సు ఆఫీసర్/టి.ఎల్.సి. సర్కిల్/ఏ.పి.ఎస్.ఇ. బోర్డు/కడప వారి పేర్న స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా, కడప వద్ద చెల్లింపబడునట్లు పొందిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించి, 20-8-86 వరకు టెండరు స్పెసిఫికేషన్‌ల కాపీలు పొందవచ్చును. ఒకవేళ స్పెసిఫికేషన్ రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవలసిన పక్షంలో స్పెసిఫికేషన్ ఖరీదు కాకుండా ప్రతి స్పెసిఫికేషన్‌నకు అదనంగా రు. 3/-లు చెల్లించవలెను. లేని పక్షంలో యివి సాధారణ పోస్టు ద్వారా పంపబడును. ఇతర పద్ధతులలో చెల్లింపు అంగీకరించబడదు. స్పెసిఫికేషన్ ఖరీదు ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి యివ్వబడదు. స్పెసిఫికేషన్ కొనుగోలుచేసిన టెండరుదారులు మాత్రమే కోటుచేయవలెను. ప్రతి స్పెసిఫికేషన్‌కు చెందిన సామగ్రి విలువలో 2½% సొమ్మును ధరావత్తు సొమ్ము క్రింద టెండరు పెట్టు సమయంలో టెండరుదారుడు చెల్లించవలసి వుండును. లేని పక్షంలో టెండరు తెరవబడుటకు పరిశీలింపబడదు.

టెండరుదారులు స్పెసిఫికేషన్ పొందుటలో తపాలా అలస్యములతో సహా ఏ విధమైన అంతస్యములకు బోర్డు బాధ్యత వహించదు. గడువు తేది మరియు సమయం దాటి అందుకోబడినవి మరియు స్పెసిఫికేషన్‌లో యిచ్చిన విధంగా సరియైన వివరణలు లేని టెండర్లు తిరస్కరించబడును. టెలిగ్రాఫిక్, ఆఫర్లు అంగీకరించబడవు.

(సం) ఏ. వి. రాఘవరెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీర్

No PRO/GS 5 (4) 1059/86-1
తెలుగు సమాచారం CIPR No. EB/86/127/Adll/C4/86

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

జి.ఒ.ఆర్.టి. నం.247. ఎనర్జి ఎన్విరాన్‌మెంటు. వైన్స్ & టెక్నాలజీ (పి.ఆర్.II) డిపార్టుమెంటు
తేది 11-6-86

దిగువ షెడ్యూలులో ఉదహరించబడిన భూమి మహబూబ్ నగర్ జిల్లా ఇటిక్యాల మండలము కోదండాపూర్ గ్రామములో ఉన్నటువంటివి ప్రజోపయోగ కార్యములకు అనగా 33/11 కె.వి. సబ్ స్టేషన్ కొరకు అవసరమైనదని.

1923. భూసేకరణ చట్టం క్రింద సవరించబడ్డ యాంత్రాంధికి తెలియ చేయడ మైనది. ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారు ఇందు నిమిత్తం సబ్ కలెక్టర్ గద్వాల్ గారిని వారి నియ్యాంధివి. సదరు చట్టం. సెక్షన్ 4(2)లో చెప్పబడ్డ అధికారాలను వినియోగించుకొనుటకు అధికారమిచ్చియున్నారు.

చట్టము లోని 17వ సెక్షన్ 4వ ఉపసెక్షన్ క్రింద ఇది దాలా జరుగు విషయమైన దృష్ట్యా చట్టములోని సెక్షన్ 5-ఎ వ నిబంధనలు దీనికి వర్తించవని ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారు నిర్దేశించు చున్నారు.

షెడ్యూలు

జిల్లా : మహబూబ్ నగర్, మండలం : ఇటిక్యాల గ్రామం : కోదండాపూర్

స. నెం	భూమి పట్టాదారునిపేరు/అనుభవదారునిపేరు		భూమివిస్తీర్ణము నాగు లేక బీడు
ఖుష్కి పట్టా స. నెం. 242/2	1) నాగమ్మ భర్త కిష్టారెడ్డి 2) రాంరెడ్డి S/o అయ్యపు రెడ్డి		ఎ-గుంట 2-09

(సం) ఆర్.పి.జె. రాజారావ్
ప్రభుత్వడిప్యూటీ కార్యదర్శి

తెలుగు సమాచారం CIPR No2444/Adl/C2/86

అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

ఆర్.సి.నెం. హెచ్. 2/100/86 తేది. 14-7-86

1928వ సంవత్సరపు 38వనెం.చట్టము మరి 1976వ సం॥పు(22)వ నెం. ఆంధ్రప్రదేశ్ సవరణ చట్టముద్వారా సవరణచేయబడిన 1894వ సం॥పు నెం. (1) భూసేకరణ చట్టము సెక్షన్ 4 (1) క్రింద జారీచేయబడిన ప్రకటన.

ఖమ్మంజిల్లా బోనకల్లు మండలము యొక్క రాయన్నపేట శివారు కలకోట గ్రామంలోని ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన భూములు ప్రజోపయోగ నిమిత్తము అనగా వెనుకబడిన తరగతుల వారికి ఇండ్లస్థలముల కొరకు అవసరమని ఖమ్మంజిల్లా కలెక్టరుగారు భావించినందున 1928వ సం.పు 38 వ భూసేకరణ చట్టముద్వారా మరియు 1976 సం॥పు (22)వ నెంబరు ఆంధ్ర ప్రదేశ్ సవరణ చట్టముద్వారా మార్పుచేయబడిన 1894వ సం॥పు నెం. (1) భూసేకరణ చట్టము సెక్షన్ 4 (1)వ అనుసరించి ఇందు కు సంబంధించిన వారందరికి తెలియగలందులకు ప్రకటించడమైనది. మరియు ఖమ్మం జిల్లా కలెక్టరుగారు మండల రెవెన్యూ అధికారి బోనకల్లు మండలము గారినివారి నియ్యంధిని మరియు వనివారిని ఈ చట్టముయొక్క సెక్షన్ 4 (2) క్రింద అధికారములను ఉపయోగించుకొనుటకు యాంధుమూలముగా అధికారములు ఇచ్చినారు.

ఈ చట్టముయొక్క సెక్షన్ 5.ఎ క్రింద కలెక్టరు విధులు నిర్వర్తించుటకు గాను సదరు చట్టము సెక్షన్ 3(సి) క్రింద మండల రెవెన్యూ అధికారి. బోనకల్లు గారిని ఖమ్మం జిల్లా కలెక్టర్ గారు నియమించినారు.

షెడ్యూలు

ఖమ్మం: జిల్లా బోనకల్లు: మండలము రాయన్నపేట శివారు కలకోట గ్రామం

భూమియొక్క వివరము మాగాణి/మెట్ట	సర్వే నెంబరు సబ్ డివిజన్ నెంబరు	పట్టాదారు అనుభవదారు	సుమారు విస్తీర్ణము
1	2	3	4
350/ఇ మెట్ట పట్టా (భాగం)	పర్చూరి అనంతయ్య (పట్టాదారు)	పర్చూరి అనంతయ్య (అనుభవదారు)	1-04 1కుంటరు చెట్లు 2 తాటిచెట్లు
350/ఈ మెట్ట పట్టా (మొత్తం)	పర్చూరి సత్యనారాయణ (పట్టాదారు)	పర్చూరి సత్యనారాయణ (అనుభవదారు)	1-04
350/ఉ మెట్ట పట్టా (మొత్తం)	పర్చూరి రామయ్య (పట్టాదారు)	పర్చూరి రామయ్య (అనుభవదారు)	1-04
350/ఊ మెట్ట పట్టా (మొత్తం)	పర్చూరి వెంకయ్య (పట్టాదారు)	పర్చూరి జనార్దనరావు (అనుభవదారు)	1-05 3 తాటి చెట్లు
351/అ మెట్ట పట్టా (భాగం)	జంగా సంగయ్య (పట్టాదారు)	వెంక ట్రావు. రామకృష్ణ (అనుభవదార్లు)	1-00
351/ఆ మెట్ట పట్టా (భాగం)	1) పర్చూరి వెంకయ్య వ॥ అప్పయ్య 2) పర్చూరి జనార్దనరావు. వ॥ అప్పయ్య (పట్టాదారు)	కొంగర రాధాకృష్ణ (అనుభవదారు)	0-10
351/ఇ మెట్ట (మొత్తం)	పర్చూరి వెంకయ్య (పట్టాదారు)	పర్చూరి జనార్దనరావు (అనుభవదారు)	0-39
351/ఈ మెట్ట (మొత్తం)	1) మందడపు వెంకట్రామయ్య 2) మందడపు నారాయణ 3) మందడపురంగయ్య 4) మందడపు నాగేశ్వరరావు (పట్టాదార్లు)	1) మందడపు వెంకట్రామయ్య 2) మందడపు నాగేశ్వరరావు (అనుభవదార్లు)	00-5
352/ మెట్టపట్టా (మొత్తం)	తూము సీతారావమ్మ (పట్టాదారు)	1) పర్చూరిజనార్దనరావు వ॥ వెంకయ్య 2) తూము అమరయ్య (అనుభవదార్లు)	2-20
		మొత్తం	9-11

(సం) ఆర్.హెచ్. ఖ్వాజా,
ఖమ్మం జిల్లా. కలెక్టరు

తెలుగు సమాచారం CIPR No. 2445/Adl/C2/86

పాలిటెక్నిక్ పరీక్షల బహిష్కరణ కొనసాగింపు

నంద్యాల వద్ద హత్య

నంద్యాల, జూలై 30 :

నంద్యాల సమీపంలోని కుందునది అవల వైపు భీమవర గ్రామం వెళ్ళే రహదారిలో శరీరమంతా బలమైన గాయాలతో రెండు కాళ్ళ పాదాలు తెగిన శవాన్ని పోలీసులు కనుగొన్నారు. శవపంచనామా గ్రామం ఎర్నపాడు నివాసి కిష్టిపాడు వెంకట సుబ్బారెడ్డి దని గుర్తించారు. హతుడు ఒక పారా కంట్రాక్టరు వద్ద పని చేస్తున్నట్లు దర్యాప్తులో తెలిసింది. నంద్యాల డి. ఎస్. పి. శ్రీ టి. కృష్ణారెడ్డి పర్యవేక్షణలో కేసు దర్యాప్తు చేస్తున్నారు. (కం)

హైదరాబాద్, జూలై 30 :

రిజర్వేషన్ల పెంపుదలకు నిరసనగా జంటనగరాలలోని పాలిటెక్నిక్ విద్యార్థులందరూ రెండవ సంవత్సరం. సైపర్ పరీక్షలను బహిష్కరించినట్లు ఆంధ్రప్రదేశ్ నవసంఘర్షణ సమితి ప్రకటించింది.

కమలానెహ్రూ పాలిటెక్నిక్, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ పాలిటెక్నిక్ విద్యార్థులు రెండవరోజు కూడా పరీక్షలు బహిష్కరించారు. నేడు మసాబ్‌టాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు పరీక్షలబహిష్కరణ కాలేదు.

రాష్ట్రమంతటా 60 యితర కాలేజీల విద్యార్థులు పరీక్షలను శాంతియుతంగా బహిష్కరించారని ఎ. పి. పాలిటెక్నిక్ నవసంఘర్షణ సమితికాళ నాయకులు శ్రీజి. వెంకటరమణారెడ్డి, శ్రీ జి. సోమరాజు, శ్రీ ఎ. రామచంద్రారెడ్డి తెలిపారు.

ఇతర పాలిటెక్నిక్ విద్యార్థులు కూడా తదుపరి పరీక్షలను, ఆగస్టు 8వ తేదీన జరుగనున్న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ పరీక్షలను బహిష్కరించాలని, ఆగస్టు 2వ తేదీ జంటనగరాల బంద్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని వారు విజ్ఞప్తిచేశారు.

హెల్మెట్లకు మరొకనెల గడువు ఇవ్వండి

హైదరాబాదు, జూలై 30,

మోటారువాహనాల యజమానులు హెల్మెట్లు కొనుగోలుచేసి ధరించటానికి యిచ్చిన గడువును మరొక నెలరోజులు పొడిగించాలని భారతీయ జనతా యువ మోర్చా ప్రభుత్వానికి, పోలీసు అధికారులకు విజ్ఞప్తి జేసింది.

నగరభారతీయ జనతా యువమోర్చా కార్యవర్గం సమావేశంలో విన్నగాక మొన్న పిల్లల స్కూలాధికారులు చెల్లించి లేదకొని మధ్యతరగతివారిపై యీ హెల్మెట్ల భారాన్ని వేయటంవల్ల ఆర్థికంగా ఇబ్బంది పాలవుతారని కనుక ఆగస్టునుండి కాక మరొకనెల రోజులు తదువాత నుండి యీ నిబంధన అమలు చేయాలని కోరాడు.

సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యుడు శ్రీ బద్దం బాల్‌రెడ్డి నగరసమస్యలు పరిష్కరించటంలో మజ్లిస్ పూర్తిగా విఫలమైందని ఆక్షేపించాడు. పాతబస్తీ అభివృద్ధి నిర్లక్ష్యం చేస్తున్నారని, కొన్ని

కామన్వెల్తు క్రీడలలో ఇంగ్లాండు, ఆస్ట్రేలియా హోరాహోరీ పోటి

ఎడింబరో, జూలై 30

ఇక్కడ జరుగుతున్న 13వ కామన్వెల్తు క్రీడలో ప్రథమస్థానం నిలుపుకోవడానికి ఇంగ్లాండు ఆస్ట్రేలియా హోరాహోరీగా పోటీపడుతున్నాయి. అయిదవ రోజు ఆటముగిసే సమయానికి వివిధ దేశాలు గెలిచిన పతకాల పట్టిక :

దేశం	బంగారు	వెండి	కాంస్య
ఇంగ్లాండు	27	20	24
ఆస్ట్రేలియా	26	15	20
కెనడా	25	20	12
న్యూజిలాండ్	4	11	9
వేల్స్	2	3	7
స్కాట్‌లాండ్	1	4	6
ఉత్తరఐర్లాండ్	1	2	2
సింగపూరు	0	0	1

ముదిగుబ్బ బంద్

కదిరి, జూలై 30 :

పెంచిన రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మంగళవారం ముదిగుబ్బ విద్యార్థులు బంద్ నిర్వహించారు. హోటళ్లు, దుకాణాలు, సరిపడా పాఠశాలలు బంద్‌లో పాల్గొన్నాయి. వాహనాలను కొద్దిసేపు ఆపి తిరిగి పంపివేశారు. లారీలు, బస్సులపై ఎన్.టి.ఆర్. డౌన్‌డౌన్, రిజర్వేషనులు తగ్గించాలినే నినాదాలు వ్రాశారు.

కదిరిలో రిజర్వేషన్లను సమర్థిస్తూ రెండు రోజులుగా విద్యార్థులలో ఒకవర్గం వారు డిగ్రీ కళాశాలవద్ద రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. వీరు 'అన్న పెంచిన రిజర్వేషన్‌లు ఓ.సి.లకువరం, ఎన్.టి.ఆర్, జిందాబాద్' అనే నినాదాలను బస్సులపై వ్రాశారు.

రిజర్వేషన్ వ్యతిరేకవర్గం వారు తాలూకా ఆఫీసు ఎదుట నిరాహారదీక్ష చేస్తున్నారు. ఆగస్టు 4వతేదీ వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగుతాయని నవసంఘర్షణ సమితి వారు తెలిపారు.

గ్రామాలలో కూడ బంద్

కదిరి తాలూకా తలుపులపుందంటంపల్లి గ్రామంలో రిజర్వేషన్లకు వత్యిరేకంగా బంద్ జరిపారు. రిజర్వేషను వ్యతిరేక ఉద్యమం గ్రామ స్థాయిలోని పాఠశాల విద్యార్థులకు కూడా వ్యాపించింది. ఎక్కడ చూసినా ఎన్.టి.ఆర్. డౌన్‌డౌన్ నినాదాలతో నవసంఘర్షణసమితి వ్యాదాలు బస్సులపై స్లోగన్లు వ్రాస్తున్నారు. (కం)

మ. 12.45, 4.00 ఉన్నత విద్యాలో కార్యక్రమం
సా. 6.30 అల్లూరి సీతారామరాజు బుర్రకథ
6.55 మాస్టర్ శ్రీనివాస్ సంగీత కచేరి
7.05 కుటుంబ సంక్షేమ కార్యక్రమం కాంతివిహారం-నాటిక
7.30 వార్తలు
7.45 వాణ్యం
8.10 చిత్రంహారి

జాతీయ కార్యక్రమాలు

8.40 సహకార్
9.00 శ్రీకాంత్-సీరియల్
9.30 ఆంగ్లంలో వార్తలు
9.50 దారిద్ర్య నిర్మూలన కార్యక్రమం
10.20 ఆరోగ్యంపై క్విజ్
10.50 జాతీయ సంగీతకార్యక్రమం
11.20 పార్లమెంటు వార్తలు
11.25 ముఖ్యవార్తలు

కదిరిలో రిజర్వేషన్ల అనుకూల ఊరేగింపు

కదిరి, జూలై 30 :

రిజర్వేషన్లను సమర్థించే 200 మంది బిసి.ఎస్‌సి.ఎస్‌టి విద్యార్థులు నేడిక్కడ ఊరేగింపు తీశారు.

ధర్మవరంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బంద్ జరిగింది. హోటళ్లు,అంగళ్లు మూసేశారు. అమడగూరు,నల్లమాడలలో విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. (కం)

దేశీయాంగశాఖ

భారత ప్రభుత్వము

ప్రీ ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్ వర్ ఆలిండియా సర్వీసెస్, మద్రాస్-35
(తమిళనాడు ప్రభుత్వ నిర్వహణలో)

అఖిలభారత సర్వీసులయిన(ఐఏయస్, ఐపియస్ మొ) హోదాగలుటకు అభ్యర్థులకు శిక్షణ ఇచ్చేందుకు షెడ్యూలుకులములు. షెడ్యూలు తెగలు, బిసిఎబ్‌డబ్ల్యస్, డీనోటిఫైడ్ కమ్యూనిటీస్, నోమాడిక్, సెమి-నోమాడిక్ జాతులకు చెందిన అభ్యర్థులు మంచిస్తే, షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగలకు చెందక పోయినప్పటికి. అభ్యర్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు స్కీల్డ్ లు,స్కాలెంబర్లుగా ఉద్యోగము చేస్తున్నట్లయితే అట్టి అభ్యర్థులనుంచిస్సీ,ప్రీ.ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్, మద్రాసు - 600 035 లో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ సెంటరులో షెడ్యూలు కులముల నుండి క్రిస్టియన్లుగా మరం మార్చబడున్నవారు అడ్మిషన్‌లకు అనర్హులు. శిక్షణా కాలంలో భోజన, నివాస వసతులు యిచ్చి ట్యూషన్ ఫీజీలను ప్రభుత్వమే భరిస్తుంది.

2. శ్రీ అభ్యర్థినులకు విడిగా హాస్టలు సదుపాయము. ప్రెసిడెన్సీ కాలేజి, శ్రీంహాస్టల్, చేపాక్, మద్రాస్-5 సందుకల్పించబడును. దరఖాస్తులకు 1986 ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ ఫలితాలు ప్రకటించిన తేదీ నుండి ఒక వారం రోజులలోగా దాఖలు చేసుకొనవలెను. ప్రిలిమినరీపరీక్షలో వుత్తీర్ణులయిన అభ్యర్థులు మాత్రమే తమ రోల్ నంబరును పోస్టుకార్డు దరఖాస్తు చేసుకొనవలెను.

3. ఈ దిగువ అభ్యర్థులకు ప్రవేశము లభించును.

(1) 1986జూన్‌లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఉత్తీర్ణులైన వారు.

(2) అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, బి. టి. అండ్ బి. యిడి, మరియు ఎంబిబిఎస్ డిగ్రీలు మినహా గ్రాడ్యుయేట్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్స్ అయినవారు.

(3) 1 ఆగస్టు 1986 నాటికి 33 సంవత్సరముల వయస్సు నిండనివారు.

(4) తల్లిదండ్రుల వార్షిక ఆదాయము (తన ఆదాయంకూడా కలుపుకొని)రు.12,000/-లకు మించరాదు.

(5) (ఎ) అభ్యర్థులు గడిచిన యేండ్లలో దేశంలోని ప్రీ - ఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్లలో దేనిలోనైనా శిక్షణ పొందినవారు. 25% సీట్ల పరిమితికి లోబడి రెండవదఫా ప్రవేశమునకు అర్హులు.

(బి) 2సార్లు కంటేఎక్కువ సార్లు కోచింగు తీసుకొన లేదని ఈ అభ్యర్థులు ఒకడిక్లరేషన్‌కు దాఖలుచేసుకొనవలెను.

4. అడ్మిషన్ నిమిత్తం దరఖాస్తులు విర్ణీత పారములో దాఖలు చేసుకొనవలెను. స్వంత అడ్రసు వ్రాసి రు.1.50పైసల స్టాంపులు అంటించిన కవరును జతపరచినఅభ్యర్థులు దాఖలు చేసికొని ప్రిన్సిపాల్, ప్రీఎగ్జామినేషన్ ట్రైనింగ్ సెంటర్, ఆల్ ఇండియా సర్వీసెస్, ఐఏఎస్, ఐ. పి. ఎస్., నెం. 14 సౌత్ రోడ్, వెస్ట్ సి. ఐ. టి.నగర్, మద్రాసు-600 035 వారి నుండి పొందవచ్చును.

(1) వ్యక్తి యొక్క పేరు మరియు చిరునామా.
(2) విద్యార్హతలు.
(3) తేది 1-8-86 నాటికి పుట్టిన తేది మరియు వయస్సు.
(4) తల్లిదండ్రుల వార్షిక ఆదాయము. తనకు/అమె స్వంత అన్ని విధములుగా చేర్చి.
(5) 1986 జూన్‌లో జరిగిన ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ తనకు/అమె ఉత్తీర్ణులైనారా! అయితే రోల్ నెంబరు.

డైరెక్టర్ ఆఫ్ ది - ద్రావిడర్ అండ్ ట్రైబల్ వెల్ఫేర్
మద్రాసు - 5.

DIPR No. 28560/86-21/MA.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్

ఈ దిగువ తెల్పిన విధంగా మెదక్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, హైదరాబాద్ డివిజన్ మరియు హైదరాబాదు ఏరియా యొక్క టెలిఫోన్ డైరెక్టరీను ముద్రించుటకుగాను డైరెక్టర్ టెలికమ్యూనికేషన్స్, హైదరాబాదు ఏరియా, 2 వ అంతస్తు, సి.టి.ఓ. బిల్డింగ్, నికిందరాబాదు-500003చే నీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములకుగాను ఈ ఆఫీసు యొక్క అకౌంట్సు ఆఫీసర్ పేర్న మాత్రమే రు. 10/-లకు పోస్టల్ ఆర్డరు పొంది చెల్లింపు డైరెక్టర్ కార్యాలయము, టెలికమ్యూనికేషన్స్, హైదరాబాదు నుండి పొందవచ్చును. టెండరు ఫారములు తేది. 25-7-86 నుండి అన్ని పనిదినాలలో జూలై ఉ. 9-30 గం.ల నుండి సా. 5-30 గం.ల మధ్య లభించును.

పని వివరణ

టెలిఫోన్ డైరెక్టరీలను, ప్రకటనల కోసం కలర్ పేపరు, కంపోజింగ్, ప్రింటింగ్, బైండింగ్ వగైరాలతో సహా పూర్తిగా ప్రింటింగ్ చేసి సప్లయి చేయుట. కవరు మరియు ప్రధాన పేజీలకు కావలసిన పేపరు ఈ డిపార్టుమెంటుచే సప్లయి చేయబడును.

ఎ) హైదరాబాదు డివిజన్	5.500	ప్రతులు (షుమారు)
బి) మహబూబ్‌నగర్ డివిజన్	4.500	-డిటో-
సి) నిజామాబాదు డివిజన్	6.000	-డిటో-
డి) హైదరాబాదు ఏరియా (కంబైన్డు)	1.500	-డిటో-

పని అంతటి సుమారు విలువ రు. 60.000 ధరావతుసొమ్ము రు. 600 (దీనిని డి.డి. రూపంలో అకౌంట్సు ఆఫీసర్. O/o డి ఇటి హైదరాదు పేర్న మాత్రమే చెల్లించాలి) పని పూర్తికి గడువు : అప్పగించిన తేదీ నుండి 45 రోజులు

davp 711 (338) 86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

సామిల్ డివిజన్ జన్నారం
అదిలాబాదు సర్కిలు

లేఖ నెం. 6988/81/S5 తేది. 23-7-86

టెండర్ నోటీసు

ఇందుమూలముగా తెలియపరచునదేమనగా కోసిన కర్ర ముక్కలు వంట చెరకుకు పనికి వచ్చునవి. (నెంపు దాదాపు 20 లారీలు) ప్రభుత్వ రంపపు కోత మిల్లు పరిధి జన్నారంలో తయారు అగును.

కాపున సీలువేయబడిన టెండర్లు తేది. 10 ఆగస్టు 1986నాడు మ. 2గం. వరకు గాని అంతకు పూర్వముగాని డిస్ట్రిక్ట్ పారెస్టు సామిల్లు డివిజన్ కార్యాలయములో దాఖలు చేయవలయును. అట్టి సీల్డు టెండర్లు అదేరోజున సాయంత్రం 4 గం.లకు ఆఫీసులో హాజరయిన టెండరుదార్ల సమక్షమునందు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు E.M.D. రూ. 1000/- డి డి. రూపమునగాని లేక రొక్కము రెంజి ఆఫీసర్ సామిల్ జన్నారం గార్కిగాని చెల్లించి అట్టి డి.డి.ని గాని లేక రసీదుగాని టెండరులో జతపరచవలయును. ఇతర వివరములు ఈ క్రింది చేత్రాలుగారి కార్యాలయములో పనివేళలందు పొందవచ్చును.

(సం) డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసర్
సామిల్ డివిజన్ జన్నారం

తెలుగు సమాచారం CIPR No. 2449/ Ad1/ C2/86

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 13-7-1986 తేదీనాటిసాధారణ పరిపాలన (జనరల్-బి)శాఖ జి.వి.ఎం.ఎస్. నం. 382ద్వారా 1952 విచారణచట్టంలో (కేంద్రచట్టం 60/1952)ని సెక్షన్ 3కింద తెలిపిన అధికారాలను ఉపయోగిస్తూ దిగువతెలిపిన ప్రజాహిత విషయాలనుగూర్చి సమగ్రంగా విచారణ జరిపేందుకు గాను నన్ను విచారణ సంఘంగా నియమించింది. విచారణను పూర్తి చేసి 31-10-1986 లోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నివేదికను దాఖలు చేయాల్సి వుంటుంది.

1) వరంగల్ జిల్లా పస్రగ్రామం వద్ద 21-3.86న దిడ్డిరాజు (వెంకట్రావు కుమారుడు) ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులకు మరియు పోలీసు కాల్పుల్లో మరణించిన మొహమ్మద్ ఖాదా మరణానికి దారితీసిన పరిస్థితులను కనుగొనుట.
2) దిడ్డిరాజుఆత్మహత్యకు, మొహమ్మద్‌ఖాదాదారుకుమరణానికిదాధ్యులైనవారిని గుర్తించుట.
3) బలప్రయోగంమరియుఉపయోగించిన బలప్రయోగంమోతాదు సరైనదా కాదా అని నిర్ధారించుటకు.
4) ఎవరైనా వ్యక్తి, వ్యక్తుల లేదా ఏ అధికారి నిర్లక్ష్యంవల్లపై సంఘటనలు జరిగేందుకు దారితీసే పరిస్థితులు ఏస్థాయిలో అని పరిశీలన జరుపుటక

మరుగుదొడ్డిని శుభ్రపరచడానికి కూడా ఆందోళనే!

హైదరాబాద్, జూలై 30:

మెహిదీపట్నం డివిజన్‌లోని ఉప్పర బస్తీలోఉన్నఒకేఒక మరుగుదొడ్డిని ఎప్పటి కప్పుడు శుభ్రపరచక పోవడంవల్ల తీవ్ర దుర్వాసన మొదలైంది, మున్సిపల్‌శాఖవారి ఉదాసీనవైఖరిని గ్రహించిన స్థానికులు తమ సొంతడబ్బులతో శుభ్రపరచుకునే వారని ఇప్పుడు ఈ వాసన తీవ్రస్థాయికి దొడ్డి వున్నదని ప్రస్తుతం యీ మరుగు దొడ్డిని కూడ తలుపులతో బిగించివేయడం వల్ల విధిలేక రోడ్లపైన మలమూత్ర విసర్జన చేస్తున్నారని ఆయన తెలిపారు.

మరుగుదొడ్డిని శుభ్రపరచడానికి కూడా ఆందోళనచేసే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన పేర్కొన్నారు. (కం)

మండల వ్యవస్థ సహకార శాఖకు గండం

హైదరాబాద్, జూలై 30:

ప్రభుత్వ యంత్రాంగంలో భాగస్వాములయిన ఉద్యోగులతో వారి సంఘాలతో చర్చించకుండా రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా పంచాయితీమండల వ్యవస్థను భరాలు చేసిందని రాష్ట్ర సహకార ఎన్జీవోల సంఘం ఒక ప్రకటనలో విరసన తెలిపింది.

ఈనిర్ణయంవల్ల ప్రస్తుతం పంచాయితీ సమితులలో పనిచేస్తున్న కోఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రార్లు, విస్తరణ అధికారులస్థాయి సీనియర్ ఇన్స్‌పెక్టరు, మండలసహకార అధికారి స్థాయికి కుదించుకు పోతుందని వారు విమర్శించారు.

అంతేకాక సమితులలోపనిచేస్తున్న 330 మంది సహకార సబ్‌రిజిస్ట్రార్లను కొత్త పోస్టులు కల్పించకుండానే సహకార శాఖను తిప్పివేయడంవల్ల దిగువ స్థాయి లోనివారు తొలగింపబడతారని సంఘ అధ్యక్షుడు శ్రీ పి.వి. రమణయ్య, ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్.పురుషోత్తం, కార్యదర్శి శ్రీ కె.ఎస్.ఎస్.మూర్తి ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

సహకార శాఖలు ఆడిట్‌కు మంజూరైన వారితో సహా 1104 మంది సీనియర్ ఇన్స్‌పెక్టర్లను మండల సహకారాధికారులుగా పని చేయటానికి పంపనున్నారని, సహకారశాఖలో అ ఖాళీలు భర్తీ చేయకపోవడంవల్ల దర్యాప్తులు, ఆడిట్లువంటి కార్యకలాపాలు కుంటు పడతాయని వారు ఆరోపించారు.

సహకార శాఖకు మంజూరైన 600 ఉద్యోగాలను మండలాలకు మళ్లించటం వల్ల సహకార సంఘాల ఆడిట్ పని నిలిచి పోగలదని వారు హెచ్చరించారు, సహకార శాఖ ఆడిట్ సిబ్బందిని మండలాలకు మళ్లించటం ద్వారా పంచాయితీమండల వ్యవస్థ అమలు చేయాలని ప్రయత్నించటం తిరోగమన చర్య అని వారు విమర్శించారు.

ప్రజల వాకిళ్లవద్దకు పాలనను తీసుకు వెళ్ళటానికి మండల వ్యవస్థ అమలు అలోచనను అభినందిస్తూ సహకారశాఖ పరిస్థితిని దృష్టిలో నుంచుకొని పునః పరిశీలించాలని వారు కోరారు.

నగరంలో అంతర్జాతీయ వాలీబాల్ పోటీలు

హైదరాబాద్, జూలై 30:

అంతర్జాతీయ వాలీబాల్ పోటీలు నగరంలో వచ్చేనెల 5నుండి 11వ తేదీ వరకు జరుగనున్నాయి. భారత్, సోవియట్ రష్యా, జపాన్, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు ఈ పోటీలో పాల్గొంటాయి.

రాష్ట్ర శాసన సభ స్పీకర్ శ్రీ ఎం. నారాయణ రావు నేరేడ్మెట్‌లో ఒక పత్రికా విలేకరుల సమావేశంలో ఈ విషయాలు తెలిపారు. మొదటి దశలో పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ భారతాలకు చెందిన జూనియర్, జట్లు పోటీ పడతాయి. రెండో దశలో జరిగే సూపర్‌లీగ్‌పోటీల్లో సోవియట్ రష్యా, జపాన్, భారతాలకు చెందిన సీనియర్ జట్లు పాల్గొంటాయి.

యుగోస్లేవియా ప్రధానికి ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జులై 30:

భారత్‌తో స్నేహ సంబంధాలనుమరింత పటిష్టం చేసుకోవడానికే తానిక్కడకు వచ్చినట్లు యుగోస్లేవియా ప్రధాని శ్రీ బ్రాంకో మికులిక్ చెప్పారు.

భారత్‌దేశంలోఐదురోజులు పర్యటించే నిమిత్తం ఆయనసేరిక్కడకు చేరుకున్న వెంటనే విమానాశ్రయంలో ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీమతి సోనియాగాంధీ శ్రీ బ్రాంకోకు ఘన స్వాగతం పలికారు.

ఆగస్టులో రైతు కార్యాచరణ కమిటీ జిల్లా వారీ సదస్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 30:

అఖిలపక్ష రైతు కార్యాచరణ కమిటీ ఆగస్టు 21నుండి 28వ తేదీవరకు జిల్లా వారీ సదస్సులను నిర్వహిస్తుంది.

ఆగస్టు 21న మహబూబ్‌నగర్, 22 కర్నూలు, 23 అనంతపురం, 24 చిత్తూరు 25 కడప, 26 నెల్లూరు, 27 ప్రకాశం జిల్లాల సదస్సులు జరుగుతాయి. ఈ సదస్సులకు కార్యాచరణ బృందం నాయకులు సర్వశ్రీ మందపాటి నాగిరెడ్డి, నరోలబాలిరెడ్డి, ఇ.వరదారెడ్డి, నరసింహయ్య, ఎస్. తోగారెడ్డి హాజరవుతారు.

ఆగస్టు 21న గుంటూరు, 22న కృష్ణా, 23న పశ్చిమ గోదావరి, 24న తూర్పు గోదావరి, 25 విశాఖపట్టణం, 26 విజయనగరం, 27 శ్రీకాకుళం జిల్లాల సదస్సులకు సర్వశ్రీ వై.వి. కృష్ణారావు, ఎం. వెంకయ్యనాయుడు, దేవినేని రాజారాం, కొరటాల సత్యనారాయణ, కె. విద్యాసాగరరావు హాజరవుతారు.

అదే తేదీలలో వరుసగా నల్గొండ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు, మెదక్, 28న రంగారెడ్డి జిలాల సదస్సులకు సర్వశ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు, సి. జంగారెడ్డి, బి.ఎస్.రెడ్డి, జె.దామోదరం పు,సి. సర్వి రెడ్డి హాజరవుతారు.

కడపజిల్లాలో పశువుల పంపిణీ

కడప, జూలై 30

సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకం క్రింద కమలాపూర్ విప్పిరాపురం గ్రామాలలో డు 39పేం ఖరీదైన 30ముర్రా జాతి దూడలను 15మంది హరిజనులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ కె.సి. వెంకటరెడ్డి తెలిపారు.

హరిజన కార్యాచరణ పథకం క్రింద 50మంది హరిజనులకు 20శాతం సబ్సిడీతో ఎం.పి.చారి పశుగ్రాస విత్తనాలు సరఫరా చేశారు. కడపు పహాయక కార్యక్రమంలో భాగంగా 409మందికి 50శాతం సబ్సిడీతో 3మెట్రిక్‌టన్నుల పశుగ్రాసం 10.5 మెట్రిక్‌టన్నుల మేత సరఫరా చేశారు.

జూన్ నెలాఖరువరకు 3710 పశువులకు చికిత్స చేశామని, 10.443 పశువులకు టీకాలు వేశామని శ్రీ వెంకటరెడ్డి తెలిపారు.

దేవాదాయ సవరణ బిల్లు ఉపసంహరణ

హైదరాబాద్, జూలై 30:

శాసనసభలో నేటి ఏజెండాలో చేర్చిన హిందూ ధర్మాదాయ, దేవాదాయసంస్థల చట్టం సవరణ బిల్లును దేవాదాయ శాఖ మంత్రి శ్రీ యతిరాజారావు ఉపసంహరించుకొన్నారు.

ప్రతిపక్షసభ్యుల కోర్కెపై బిల్లు ఉపసంహరించుకోడానికి గల కారణాలను వివరిస్తూ శ్రీ చల్లా కొండయ్య కమిటీ సిఫార్సులు దృష్ట్యా ఇంకా పలు సవరణలు తెచ్చి మొత్తం చట్టాన్ని మార్చవలసి ఉన్నందువల్ల ఈ సవరణ బిల్లును ఉపసంహరించుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ సంగతి ఏజెండాలో చేర్చే ముందు తెలియదా అని కొందరు ప్రతిపక్ష సభ్యులు అన్నారు. ఉపసంహరణ తీర్మానం అమోదంతర్వాత ఆ అంశంపై చర్చ జరగరాదని అధికారపక్ష సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ అన్నాడు

ఇన్నర్‌రింగ్ రోడ్డు నిర్మాణ పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 30:

జంటనగరాల చుట్టూ ఇన్నర్ రింగ్ రోడ్డునిర్మాణానికిసంబంధించిన పథకాన్ని రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ కె. జానారెడ్డి నేడు శాసనసభ ముందుంచారు. 52 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డులో 35.28కిలోమీటర్ల నిర్మాణాన్ని రోడ్లు భవనాలశాఖ మిగతా 16.8 కిలోమీటర్ల రోడ్ నిర్మాణాన్ని నగరపాలక సంస్థ చేపడుతుంది. ఈ రోడ్డు నిర్మాణానికి 943 లక్షల 44 వేల రూపాయల మేరకు ఖర్చవుతుంది.

బోనాల పండుగ: ఘర్షణలో ఒకని మృతి

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 30:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంకాల గ్రామంలో బోనాలపండుగ సందర్భంగా ఒకే మతానికి చెందిన రెండు కులాల మధ్య జరిగిన ఘర్షణ హత్యకు దారి తీసింది.

సమ్మయ్య అనే 35 సంవత్సరాల వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ ఘర్షణలో పానమ్మ (60) నారాయణ (25) రామయ్య (36) బలరాజ్ (30) లు తీవ్రంగా గాయపడ్డారు. బలరాజ్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ కేసుకు సంబంధించి ఇంతవరకు ఎలాంటి అరెస్టులూ జరుగలేదు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతి తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం

హిందూపురం, జూలై 30:

ఎన్నో సంవత్సరాలుగా వెనుకబడిన వారికి సమాజంలో సముచిత సమున్నత స్థానంకల్పించటానికి తె. దే. ప్రభుత్వం సదుం బిగించిందనీ, రాష్ట్ర గ్రామీణ నీటి పారుదల సంస్థ చైర్మన్ శ్రీ పి.వి. వెంకట్రామడు, రాష్ట్ర అబ్కారీ చైర్మన్ శ్రీ పి. రంగనాయకులు ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో తెలిపారు.

వెనుకబడిన వర్గాల వారి పట్ల శేవలను సానుభూతి వాక్యాలు వల్లిస్తే సరిపోదనీ, వాటిని కార్యరూపంలో పెట్టడం న్యాయమనీ, అలాంటి రిజర్వేషన్‌ల విషయంలో టి. పి. మండల్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని వారు సూటిగా ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలవారి అభ్యున్నతికి నిర్విరామంగా కృషి చేస్తుందని వారు హామీయిచ్చారు.

పాతబస్తీలో వైభవంగా బోనాల వేడుకలు

హైదరాబాద్, జూలై 30:

పాతనగరంలో బోనాల వేడుకల మొదటి ఘట్టం ప్రారంభమయింది.

ఆదివారం సాయంత్రం షాలిబండ శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం నుంచి దేవీఘటాలు ఊరేగింపుగా ఆయా దేవాలయాలకు తీసుకువెళ్ళారు.

ఊరేగింపులో సుమారు పదివేల మంది పాల్గొన్నారు.

ఈ దేవీఘట్టాలకు లాల్‌దర్వాజా మహాకాళి దేవాలయంవద్ద ఆ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీ జి. మహేశ్‌కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీ సంగప్రకాశ్, అలియాబాద్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ సి. కృష్ణ పూలుజల్లుతూ స్వాగతం పలికారు.

గౌలిపురా మహంకాళి దేవాలయంవద్ద శాసనసభ్యులు శ్రీ ఎ. నరేంద్ర షాలిబండ పోచమ్మ దేవాలయంవద్ద కార్పొరేటర్ శ్రీ సుశీల్‌దేవ్ ఆర్య స్వాగతం పలికారు. ఇక్కడి ఆలయాలలో బోనాల ఉత్సవాలు నిర్వహించడానికి సంఘాలను ఎన్నుకున్నారు. లాల్ దర్వాజా మహాకాళి ఆలయ ధర్మకర్తల మండల అధ్యక్షులుగా శ్రీ జి. మహేశ్ కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీ సుధాకర్ గౌడ్ శ్రీ ఎ. నారాయణరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ యస్. ప్రకాశ్, కార్యదర్శులుగా శ్రీ కె. సంతోష్ కుమార్, శ్రీ సి. దేవేందర్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ ఎ. శంకర్‌ముదిరాజ్ శ్రీ నవీన్‌కుమార్, కోశాధికారిగా శ్రీ ఆర్. సుదర్శన్, కార్యనిర్వాహక సలహాదారులుగా శ్రీ ఆర్. రమేశ్ గౌడ్‌లను ఎన్నుకున్నారు.

ఆలయ కమిటీలు

ఈ కమిటీ సలహాదారులు శాసనసభ్యులు శ్రీ ఎ. నరేంద్ర, అధ్యక్షులు శ్రీ గుంటి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీ ఆర్. సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ముత్యాలు, కోశాధికారి శ్రీలక్ష్మణ్ రాజు.

పాతబస్తీ మేకల బండ సల్లబోవమ్మ దేవాలయ కమిటీకి అధ్యక్షులు శ్రీ యస్. హన్మంతరావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎ. జ్ఞానేశ్వర్, ప్రధానకార్యదర్శి శ్రీ బోజి రెడ్డి, కార్యదర్శులు శ్రీ వెంకట్‌రెడ్డి శ్రీ ఎం. ఆనంద్, కోశాధికారి శ్రీ ఎ. నారాయణ, కార్యవర్గ సభ్యులు శ్రీ ఎ. శ్రీనివాస యాదవ్, సలహాదారులు.

ఆగస్టు 3 వరకు ఆయా దేవాలయాలలో పూజలుసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

మూడో తేదీ బోనాలన్నీ సమీప అలయాలకు చేరి నాల్గవతేది మధ్యాహ్నం ఊరేగింపుగా మూసీనదిలో నిమజ్జనం చేస్తారు.చివరిరోజు జరిగే ఊరేగింపులో సుమారు ఐదు లక్షలమంది పదివేల బోనాలు పాల్గొనే అవకాశం ఉందని అంచనా.

గౌలిపురా ఆలయం నుంచి వచ్చే బోనాల ఊరేగింపుకు శ్రీ ఎ. నరేంద్ర నాయకత్వం వహిస్తాడు. లాల్‌దర్వాజా నుంచి వెళ్లే జులూస్‌కు కార్పొరేటర్ శ్రీ పి. కృష్ణ నాయకత్వం వహిస్తాడు. (కం)

భూదానయజ్ఞ భూమి అన్యాక్రాంతం

హిందూపురం, జూలై 30

ఆచార్య వినోబాభావే పర్యటన సందర్భంగా 1954లో పులిమితి, నల్లవల్లికి చెందిన యిద్దరు వ్యక్తులు దానం 100 ఎకరాల భూమిదానం చేశారు.

ఈ భూమి 1976 సెప్టెంబర్ 18వ తేదీన పైసల్ గెజిట్ అయింది. ప్రస్తుతం యీ భూమి అన్యాక్రాంతం అయిందని, దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగించాలని ప్రజలు కోరారు, లేదా ఆ భూమిని విరాళదాతకు తిరిగి ఒప్పగించాలనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. ప్రభుత్వం వెంటనే సర్వే జరిపి తగినచర్య తీసుకోవాలని ప్రజల కోరిక. (కం)

సంఘాలు కార్యవర్గాలు

మల్కాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటైన భారతీయ హరిజన బలహీన వర్గాల సంక్షేమ సంఘర్షణసంఘం కార్యవర్గం.

అధ్యక్షుడు: తొన్నగంటి చంద్రయ్య ఉపాధ్యక్షుడు: అనెంగాళ్ళ నర్సింహ. కార్యదర్శి: మీసాల సర్వయ్య. కోశాధికారి: రంగాపురం ఎల్లయ్య. కార్యవర్గ సభ్యులు: మీసాల రాములు, జింక స్వామి, సుక్కరాములు.

ఈ నెల 22వ తేదీన హోటల్ బంజారాలో జరిగిన దక్షిణమండల సేల్స్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగిస్తున్న శ్రీ హృషికేశ్, ఎ. మఖత్ లాల్.

ప్రవాస భారతీయులకు భారత స్టేట్ బాంకు పథకాలు

రాజంపేట, జూలై 30:

ప్రవాస భారతీయులు స్వదేశీ సంస్థలలో పెట్టుబడి పెట్టడానికి ఎన్నో పథకాలను తయారు చేశామని భారతీయ స్టేట్‌బాంక్, ఆంధ్రప్రదేశ్ చీఫ్ జనరల్ మేనేజరు శ్రీ పి.జి. కాకోర్కర్ తెలిపారు. ప్రవాస భారతీయులు, భారత స్టేట్ బాంకులో డిపాజిట్లు చేసిన మొత్తం రు. 30 కోట్లకు చేరిందన్నారు. రాజంపేట బ్రాంచిలో డిపాజిట్లు రు. కోటి 30లక్షలు వుందన్నారు.

రాజంపేటలో స్థానిక ప్రవాస భారతీయులు, బాంకు అధికారుల ఇష్టాగోష్టి చీఫ్ మేనేజరు శ్రీ పి. వి. రావు సభికు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆకు స్వాగతం పలికారు. రాజంపేట ప్రస్తుత సంవత్సరంలో తమ బాంకు బ్రాంచి మేనేజరు శ్రీ సుబ్బారాయుడు, వ్యవసాయాభివృద్ధికి రు. 490 కోట్లు శ్రీ నాగరాజు మరికొందరు స్థానిక ఘపరిశ్రమలకు రు. 208 కోట్లు మధ్యమ ప్రవాస భారతీయులు సభలో పాల్గొంటారనీ భారపరిశ్రమలకు రు. 312 రాష్ట్రీన్నారు, సభానంతరం బాంకు ఉద్యోగులు వ్యాప్తంగా సమకూరుస్తుందని తెలిపారు. శ్రీ ఆర్.ఎల్. ప్రసాద్, శ్రీ నాగేంద్ర ఆగస్టు 16 వ తేదీ నుండి వట్టణప్రాంత కుటీర్ కనోద ప్రదర్శనలు నిర్వహించడం అభివృద్ధికి ఒక కొత్తపథకం హిందూ. (కం)



మే నెలలోజరిగిన మేయర్ఎంపికలో సోలాపూర్ నూతన మేయర్‌గా శ్రీ కిశోర్ అనంతోదేశపాండేతన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ నాగ్‌నాథ్ అల్‌కంటేపై ఘనవిజయం సాధించారు. ఈయన బి.జె.పి. కి చెందినవారు. బి. జె. పి. అధ్యక్షులు శ్రీ లింగరాజువల్యాల్, జనరల్ సెక్రటరీ శ్రీ విఠల్‌బడ్‌గంచి, ఈ ఎన్నికల్లో విశేషకృషిని గావించి సఫలీకృతులయ్యారు.

మెహది పట్నంలో యోగాసన శిక్షణ

హైదరాబాద్, జూలై 30:

మెహదిపట్నం లయన్స్ క్లబ్ సహకారంతో గాంధి జ్ఞానమందిర్ యోగ కేంద్రం మెహదిపట్నంలో నెల రోజుల ప్రత్యేక యోగాసన శిక్షణా తరగతులను నిర్వహిస్తుంది. మెహది పట్నంలోని సంతోషనగర్ కమ్యూనిటీ సెంటరులో యీనెల 27వ తేదీ ఆదివారం యీ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. శిక్షణా సమయం ఉదయం 6-30 నుండి 7-30 వరకు, సాయంత్రం 6 నుండి 7 వరకు ఆసక్తిగల ఆరోగ్యవంతులందరూ యీ తరగతులకు హాజరు కావచ్చునని గాంధిజ్ఞానమందిర్ యోగ! కేంద్రం డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ కపాడియా తెలిపారు.

Grams: SUNTHRILL Phone: 45240

విజయ్ సోలార్ ఎంటర్‌ప్రైజెస్

(ఆంధ్రరాష్ట్రమునకు ఏకైక పంపిణీదారులు)

నం.5-1-868మంగళ్‌దీప్ షోరూంప్రక్కఆవరణలో

కోఠీ, హైదరాబాద్-500195

జపాన్ ఇంజనీర్ల సాంకేతిక పరిజ్ఞానంతో తయారు అయి దిగుమతి చేసుకోబడిన అధునిక సోలార్ పాదసములు.

1) సోలార్ బ్యాటరీ చార్జర్స్: కార్, జీప్ మరియు ట్రాక్టర్ బ్యాటరీలను (12.5V) చార్జీ చేయుటకు మరియు బస్సులు వంటి భారీ వాహనముల బ్యాటరీలను (24V) చార్జి చేయుటకు ఉపయోగించుము.

2) సోలార్ వాటర్ హీటర్: నీటిని వేడిచేయు అత్యద్భుత పరికరము. 100 లీటర్ల కెపాసిటీ కలిగి 24 గంటలు వేడి నీటిని సరఫరా చేయును.

3) సోలార్ పోర్టబుల్ జనరేటర్ (చిన్నదిగా వుండి, తక్కువ బరువు కలిగి టూ-ఇన్-వన్ వలె కన్పించును): 6V మరియు 12V బ్యాటరీలను చార్జీ చేయును, మరియు దీని ద్వారా రెండు ట్యూబులైట్లు ఒక ఫ్యాన్ ఒక మరియు టి.వి.లకు కరెంటుసరఫరా చేయవచ్చును.

4) సోలార్ పోర్టబుల్‌లాంత్రన్: 6 Waits ట్యూబ్‌లైటు కలిగి రాత్రింబవళ్లు పని చేయును.

5) సోలార్ మెర్రిగోరౌండ్: ట్యూబ్‌లైటు కాంతి వేడి వలన పనిచేయును. షోరూంలకువచ్చినిటి నిమిత్తం ఉపయోగపడును.

6) సోలార్ చార్జర్ ప్యాక్: 1.5V పెన్‌సెల్స్ చార్జి చేయును. మరియు ట్రాన్సిస్టర్స్‌కు విద్యుత్ సరఫరా చేయుటకు ఉపయోగపడును.

7) సోలార్ రేడియో: (సింగిల్ బ్యాండ్) ఇయర్ ఫోన్స్‌తో

జిల్లాల వారి డీలర్ షిప్‌ల కొరకు పైవారిని సంప్రదించండి

జననం లేదా మరణం

మీ కుటుంబంలో సంభవించినప్పుడు

మీ స్థానిక రిజిస్ట్రారుతో

తప్పక రిజిస్టరు చేయించుకోండి

అది అనేక విధాల సహాయకారి

జనన ప్రమాణ పత్రం వయస్సుకు ఋజువు:

* స్కూలులో ప్రవేశానికి
* ఉద్యోగం సంపాదించుకోడానికి
* ఓటు హక్కును వినియోగించుకోడానికి
* డ్రైవింగ్ లైసెన్సును పొందడానికి
* పాస్‌పోర్టును తెచ్చుకోడానికి

మరణ ప్రమాణ పత్రపు అవసరం:

* ఆస్తిని వారసత్వంగా పొందడానికి
* బీమా రకాన్ని పొందడానికి
* ఆస్తి సంబంధమైన సమస్యలు పరిష్కారానికి

సరియైన సమయంలో రిజిస్టరు చేసి ప్రమాణ పత్రాన్ని ఉచితంగా పొందండి

చట్ట రీత్యా జనన మరణాల రిజిస్ట్రేషను తప్పనిసరి.

1986 సంవత్సరం సివిల్ రిజిస్ట్రేషను సంవత్సరంగా ప్రకటింపబడింది. దానిని విజయవంతం చేయటంలో సహకరించండి.

రిజిస్ట్రార్ జనరల్ ఇండియా

davp 86/28

కరకరలాడేవి, రుచికరమైనవి, అందరికీ నచ్చేవి!



పారో గ్లూకోజ్ బిస్కట్లు మీరు మెచ్చే రుచితో నిండినవి. పాలలోని స్వచ్ఛతతో, చక్కటి పోషక విలువలతో కూడినవి. ఎప్పుడూ రుచిగా, కరకరలాడేలా వుండేటట్లు ప్యాక్ చేయబడ్డవి. ఒకసారి రుచి చూశారంటే మళ్లీ మళ్లీ అవేకావాలనిపించేవి!

PARO®

Glucose MILK BISCUITS

ఎంత బలవర్ధకమో అంత రుచికరం కూడా

AKSHARA 299-86 AI

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనఱుచునకగు దా వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ జయ నామ సం. ఆషాఢమాస బ. దశమి : గురువారం

1986వ సం॥ జూలై 31 : గురువారం బ. దశమి : మ. 2-49: కృత్తిక, ఉ 6-16 వ్యాఘాతం : రా 12-18 మొదలు 2-06 వరకు.

1986 వ సం. ఆగస్టు 1. శుక్రవారం బ. ఏకాదశి : సా. 5-17 తోణి ఉ 9-19 వ్యాఘాతం : మ 8-36 మొదలు 5-24 వరకు.

శ్రీ క్షయనామ సం ఆషాఢమాస బ దశమి : 31-7-1986 గురువారం

ఆందోళనకరం

పోలీసు లాకప్‌లో మరణాల వార్తలు అధికం అవుతున్నట్లు తోస్తుంది. ఇటువంటి మరణాలు అధికం అవుతున్నాయని అనుకోవటంకన్నా వాటినిగురించిన సమాచారం ఎక్కువగా బయటపడుతోందని అనుకోవాలి. ఏ సమాజంలోనయినా నేరాలు చేసినవారుగా అనుమానించబడినవారు నిర్బంధానికి గురికావటంలో ఆశ్చర్యంలేదు. అయితే, నిందితులు నేరాలు చేసినట్లు నిర్ధారణ అయ్యేదాకా వారు నిరపరాధులని భావించటం న్యాయమని తోస్తుంది. నిందితులని నిర్బంధంలో ఉంచే వారు పోలీసువారు. పెద్ద సామాజిక పరిణామాలు వచ్చే కాలంలో పోలీసువారి పాత్ర వివాదాస్పదం కావటం సహజం. హింసద్వారా మార్పులు తీసుకురావటం న్యాయమే అని నమ్మే వారు తమ నిర్బంధం న్యాయవిరుద్ధం అనుకోవటం కూడా సహజమే. హింస ఎవరుచేస్తే తప్పు, ఎవరుచేస్తే ఒప్పు అని నిర్ణయించటమూ కష్టమే. కాని రక్షకులుగా పరిగణించబడేవారే హింసకి పాల్పడినవారుగా పేరుపొందితే చాలా ఆందోళన కలిగించే ప్రశ్నలు కొన్ని ఉదయించకుండా ఉండవు.

ఆర్థిక స్తోమత కలవారు న్యాయవాదులని కుదుర్చుకోగలరు వారు అధికంగా పోలీసుబెడదకి గురికాకపోవచ్చు. బలహీనవర్గాలుగా పర్గింపబడేవారే అన్నిరకాల బాధలకి గురి అవుతూ వస్తారు. జైలులుబయట వారికి తగిన సంరక్షణ లభించకపోతే జైలులో పరిస్థితి వారిగతి చాలా హీనంగా ఉంటోంది. భారతదేశంలో ఇటీవల కాలంలో అభివృద్ధిచెందిన సంప్రదాయాలు చాలావరకు పాశ్చాత్యదేశాల నుంచి సంక్రమించినవే. ఆదేశాలలో నిర్బంధంలోఉన్న నిందితులు హింసకి గురికారని ఎవరూ అనలేరు. అయితే అక్కడ వ్యక్తి స్వాతంత్ర్యాలకి విలువ ఎక్కువ. ప్రచార సాధనాల మీద ఆంక్షలు తక్కువ. అందుచేతనే చెడు ఏదయినా జరిగినప్పుడు జనసామాన్యాన్ని కదిల్చివేసేవిధంగా యదార్థాలు బయటపడుతూ ఉంటాయి. భారతదేశంలోనూ ఇటువంటి పరిణామాలు వస్తే మంచిదని అంగీకరించాలి. ఎంత బండబారిపోయినవారయినా ప్రజాభిప్రాయానికి భయపడితే వారు దుష్కృత్యాలు చేసే అవకాశాలు తగ్గగలవు.

నష్టాలు తగ్గే మార్గం

రాష్ట్ర విద్యున్మండలుల నష్టాలు ఆరవ పంచవర్ష ప్రణాళిక చివరికి సుమారుగా రు. 4472 కోట్లు ఉన్నాయని కేంద్ర విద్యుత్ శాఖ సహాయమంత్రి శ్రీమతి సుశీలా రోహతగి లోక సభలో ప్రకటించారు.

ఏడవ పంచవర్ష ప్రణాళికలో నష్టాలు రు. 11757కోట్లు ఉండగలవుపుకాని సబ్సిడీలు పగయురాలద్వారా ఈ మొత్తాన్ని రు 2830 కోట్లకి తగ్గించటానికి వీలుఉంటుందని ఆమె తెలిపారు.

ఈ అంకెలు ఎవరికయినా ఆందోళనకరంగా ఉండగలవు సోవియెట్‌లకి విద్యుచ్ఛక్తి కలిపితే సోషలిజమ్ అని లెనిన్ అన్నాడంటారు. అధునిక పారిశ్రామిక సమాజాలలో విద్యుచ్ఛక్తి అతి ముఖ్యమయిన సాధనం. పంచవర్ష ప్రణాళికలలో దీనికి, నీటిపారుదలకి అతిముఖ్యమయిన స్థానం లభించినది ఇటీవల కొంతకాలంగా దేశంలో విద్యున్మండలులు పని చేసేతీరు తీవ్ర విమర్శకి గురిఅవుతోంది. శ్రీమతి రోహతగి ప్రకటన విమర్శని పెంచవచ్చు. కొన్ని సంవత్సరాలక్రితం పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబసు తమరాష్ట్రంలోని విద్యున్మండలి ఏమాత్రం సరిగ్గా పనిచెయ్యటంలేదన్న అభిప్రాయాన్ని తరుచు ప్రకటించేవారు కాంగ్రెసు-ఐ నాయకుల పైఖరిలో బాగా మార్పు వస్తోంది కనుక అపోర్టీ నాయకులు ఏమిఅన్నా ఆశ్చర్యం లేదు

ఆర్థిక నిపుణులు కొందరి అభిప్రాయం ప్రకారం భారతదేశంలో రాష్ట్ర రవాణా సంస్థలు, విద్యున్మండలుల నష్టాలు అభివృద్ధి ఆశించినంతగా లేకపోవటానికి ప్రధానకారణం విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని క్రమంగా ప్రయివేటురంగంలోకి ఎంతో కొంత మార్చినట్లయితే పరిస్థితులు మెరుగుకాగలవని కొందరు అంటున్నారు ప్రయివేటురంగంలో ఉన్న విద్యుదుత్పత్తి కేంద్రాలు ప్రభుత్వరంగంలో ఉన్నవాటికన్నా బాగా పనిచెయ్యగలవనటంలో సందేహంలేదు. (ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర విద్యున్మండలులు మాత్రం లాభాలు గడిస్తున్నాయి) విద్యున్మండలుల పెట్టుబడిఅంతా అప్పుల రూపంలోనే ఉన్నదనీ, మూలధనం బాగా ఏర్పాటుచేస్తే నష్టాలు తగ్గగలవనీ కొందరు అంటున్నారు.

సప్తమ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయ రంగం

సప్తమ పంచవర్ష ప్రణాళికలో వార్షిక వ్యవసాయాభివృద్ధిని 4 శాతం గాను, ఆహారధాన్యాల దిగుబడిలో వార్షికాభివృద్ధిని 3.7 శాతం గాను నిర్దేశించుకొన్నాం. ఈ లక్ష్యాలు, అరవ ప్రణాళికకన్నా అధికమైనా, అవి ఆచరణలో ఎంతవరకు లక్ష్యాలు కొచ్చేది మనం పరిశీలించడం అవసరం. వరి, గోధుమ, తృణధాన్యాల వంటి వాటిలో మనం అనుకొన్న లక్ష్యాన్ని సాధించినా, పప్పుధాన్యాలు అవరాలు వంటి వాటి పరిస్థితి దిగజారుతున్నది. అయితే యిక్కడొక విషయాన్ని మనం గుర్తుంచుకోవడం అవసరం. గత మూడున్నర దశాబ్దాల కాలంలో దేశంలో గోధుమ పంట విస్తీర్ణం 233 లక్షల ఎకరాల నుండి 667 లక్షల ఎకరాలకు పెరిగింది. వరి పంట విస్తీర్ణం 744 లక్షల ఎకరాల నుండి 984 లక్షల ఎకరాలకు పెరిగింది. పండిన పంటను వినియోగించుకొనే కొనుగోలు శక్తి లేక జనం సతమతమవుతున్నారు. ప్రభుత్వ సంస్థల వద్ద మూడు కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు నిలవ లేలాయి. కనీసం రెండు కోట్ల టన్నుల గోధుమ, కోటి టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయాలని భారత వాణిజ్యసంస్థ తంటాలు పడుతున్నది. గత రెండు దశాబ్దాలలో తలసరి పప్పుధాన్యాల వినియోగం 61.6 గ్రాముల నుండి 33.9 గ్రాములకు పడిపోయింది. ఈ పరిస్థితులలో కేవలం గోధుమ, వరి పండించాం. నిలవలపారంగా నున్నాయని బద్దకపడుకొనడం అవివేకం. పెరిగిన ఆహారధాన్యాలను పక్రమంగా వాడుకొనే పద్ధతి మన వద్ద నుండాలి. అందుకు ముందుగా జనం కొనుగోలు శక్తి పెంచడానికి వర్యలు తీసుకోవాలి. అంతేగాక పంటల దిగుబడి వ్యయం తగ్గేందుకు ప్రాతి పదికలు వేయడం అవసరం. లేకుంటే మన ఆహార ధాన్యాలు అంతర్జాతీయ మార్కెట్లో పోటీకి నిలవలేవు. ఇక అపరాలు, నూనె గింజలు, చెరకు, జనపనార, ప్రత్తి వంటి వాణిజ్య పంటల విషయంలో మనం ప్రణాళికా లక్ష్యాల నందుకొనే లక్షణాలంతగా అగుపించడం లేదు. సాగులో నుండే వ్యవసాయ భూమి 42.50 కోట్ల ఎకరాల నుండి కేవలం 45.6 కోట్ల ఎకరాలకు పెరుగుతుంది. 1981-82 నుండి 1989-90 నాటికి అంటే ఈ ఎనిమిది ఏండ్లలో పెరుగుదల 9.7 శాతం కూడా లేదన్న మాట. వెనుకటి మూడు దశాబ్దాలలో పెరుగుదల పరిశీలిద్దాం. 1950 వ దశకంలో ఇది 14.7 శాతంగా నుండగా, అది 1960వ దశకంలో 8.48 శాతానికి దిగజారింది. అది 1970 వ దశకంలో 6.79 వద్ద స్థితికి పడింది. ఈ అంకెలను పరీక్షచేసి, గత అనుభవాలను లెక్కలోనికి తీసుకుంటే సప్తమ పంచవర్ష ప్రణాళికలో కొత్తగా సాగులోనికి తెచ్చేసేల విషయంలో వేసుకొన్న అంచనాలు అవరణలో ఎంతవరకు అమలులోకి వస్తాయనేది అనుమానాస్పదమే.

1984-85 నాటికి దేశంలో 1630 లక్షల యకరాలకు నీటి వసతున్నదని లెక్కలుచెబుతున్నాయి. అందులో 321 లక్షల యకరాలకు అరవ ప్రణాళికలోనే నీరందించబడింది. ఇక ఏడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 312 లక్షల ఎకరాలకు నీరందించుకోవాలని నిర్దేశించుకొన్నాం అంటే మనమీ విషయంలో తిరోగమనంలో నున్నామన్నది స్పష్టపడుతూనే వున్నది. అరవ ప్రణాళికా కాలంలో 365 లక్షల యకరాలకు అధిక దిగుబడినిచ్చే సంకరజాతి విత్తనాలనందించగా ఏడవ ప్రణాళికా కాలంలో కేవలం 336 లక్షల యకరాలకు మాత్రమే మేలు జాతి విత్తనాల సందించడం పరిమితంగా వించుకొన్నాం. ఈ విషయంలోనూ మన ప్రయాణం వెనక్కుపోతున్నది. 1979-80 నుండి 1984-85 నాటికి రసాయనిక ఎరువుల వాడకం 50.64 శాతం పెరిగింది. అటువంటిది సప్తమ పంచవర్ష ప్రణాళికాకాలంలో 70 శాతం పెరుగగలదని ఆశించబడుతున్నది. ఇది కేవలం పేరాశగానే మిగిలిపోదని ఆశిద్దాం. ఎరువుల వినియోగం పెరగాలంటే రైతు కొనుగోలు శక్తి పెరగాలి. అది జరగాలంటే, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ముట్టాలి. జాతితో పాటుగా అంతర్జాతీయ మార్కెట్లో లభ్యమయ్యే ధరలకే మన రైతాంగానికి కూడా ఎరువులందేటట్లు చూడడం అవసరం.

1981 జనాభా లెక్కల ప్రకారం వ్యవసాయ భూములే 26 శాతం సన్నకారు, చిన్నకారు రైతులకు చెందినవి వారి కున్నచిన్న కమతాల అభివృద్ధి పరచి, వారిని ప్రగతి పథానికి పయనింపజేయవలసినదే. తప్పలేదు. పైగా భూసంస్కరణలను బుద్ధి పంస్కరణలను కూడా కాదనేవారు లేరు. కాకుంటే కేవలం సన్నకారు, చిన్నకారు రైతాంగానికే పరిమితమయిన అభివృద్ధి. మనవ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్ళడం అసాధ్యం కనుక సమగ్ర వ్యవసాయాభివృద్ధి పథకాలను సత్వరం చేపట్టవలసిన అవసరమున్నది. దానితో పాటుగా మెట్ట వ్యవసాయాన్ని వర్షాధారంపై పండే పంటలను ప్రోత్సహించడం మంచిది, అస్సాం, బీహార్ ఓరిస్సా వంటి రాష్ట్రాలలో సగటు యకరానికి దిగుబడి జాతీయ దిగుబడి కన్నా తక్కువగ నుంటున్నది. వరి విషయంలో జాతీయ యకరాదిగుబడితో పోలిస్తే ఈ రాష్ట్రాలలో సగటు యకరాలవారి దిగుబడి నానాటికీ అడుగుకు జారిపోతున్నది. ఈ అంతరాలసంతమొందించడానికి చర్యలు తీసుకోవాలి. గత పదిహేనేండ్లలో తృణధాన్యాలు అవరాలు పండే పొలాల విస్తీర్ణం 1056 లక్షల యకరాలనుండి 996 లక్షల యకరాలకు పడిపోయింది. 1986-87లో 140 లక్షల టన్నుల పప్పుధాన్యాలను పండించాలని. లక్ష్యంగా పెట్టుకొన్నాం అయితే 1970-71నుండికూడా ఈపంటలవార్షిక దిగుబడి 120 లక్షల టన్నుల వద్దనే తచడుతూన్నది. 1982-83 లో 19 కోట్ల టన్నుల చెలుకు పండగా, అది 1984-85 నాటికల్లా 17 కోట్ల టన్నులకు దిగజారింది. గత రెండు సంవత్సరాలలో రెండున్నర వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని వెచ్చించి వంట నూనెలను పెద్ద ఎత్తున పరాయి దేశాల నుండి దిగుమతి చేసుకున్నాం 1984-85 లో శ్రీకారం చుట్టబడిన జాతీయ నూనె గింజల అభివృద్ధి పథకం, నూనె గింజల ఉత్పత్తిలో ఆశించిన సత్ఫలితాల నందించ గలదని ఆశిద్దాం. ప్రత్తి, జనపనార, మిర్చి, పసుపు వంటి వాణిజ్య పంటల సాగు తగ్గుతున్న ఇబ్బందులను పరిష్కరించడానికి సప్తమ పంచవర్ష ప్రణాళికలో సర్లైన ఆలోచనలున్నట్లు తోచదు.

అసలు వీటి అన్నింటి కన్నా ముందు వ్యవసాయం అభివృద్ధి చెందనిదే, జాతీయాభివృద్ధి జరగదనే ఆర్థిక సూత్రాన్ని ఏలినవారు గ్రహించడం అవసరం. ముందు అది గ్రహిస్తే, దానికవసరమైన ఆలోచనలు చేసి అమలు పరచడం అంత కష్టం కాదు.

—డాక్టర్ యలమంచిలి శివాజీ



(గత సంచిక తరువాయి)

61 సూర్యోదయమవనే సుందరదృశ్యాన్ని చూడాలన్న తృప్తితో అందరూ కిందికి దిగిపోతున్నారు.

అలా రెప్పవాల్చకుండా సముద్రంవేపే చూస్తోంది సత్య. సముద్రపు తెరటాలు పువ్వెత్తునలేచి పడుతున్నాయి. బాలర్లు దిన్నపడకల్ని అలలుతాకినప్పుడు అవి అలలమీదనుంచి ఎగురుతున్నట్లనిపించి భయంగా అన్పించినా, ఆ దృశ్యం మాత్రం తమాషాగా వుంది.

మనిషిని తోసేటట్లుగా వీస్తోంది గాలి. ఎండ పెరుగుతున్నకొద్దీ తెరటాలవేగం హెచ్చుతోంది.

ఆ దృశ్యాన్ని ఎంతసేపు చూసినా తనివితీరటంలేదు సత్యకు.

మోళి చెడదామంటున్నా ఉ, అంటూనే నిలబడిపోతోంది.

"ఇంకా మనం చూడాల్సినవి చాలావున్నాయి. అదిగో దూరంగా కన్పడుతున్న వివేకానంద రాక్ మెమోరియల్. అక్కడికి వెళ్ళాలి" అన్నాడు

"అసలక్కడికి మనుషులు వెడతారా?" అంది భయంతో మూడిన అనుమానంతో.

"అహ! ఎందుకువెళ్ళరు. కావాలంటే చూడు అన్నాడు బైనాక్యులర్ ఆమె కళ్ళదగ్గరుంచుతూ.

నిజంగానే అక్కడ మనుషులు వున్నారు.

"సముద్రంమధ్య ఎలా కట్టారసలు. అదో ఆ చిన్నపడవలమీదయితే మాత్రం నేను రాను. ఇక్కడనుంచి నాకు కదలబుద్ధి అవడంలేదు ఇప్పటివరకు చూసిన సముద్రాలకన్నా ఇక్కడే బాగుంది" అంది కళ్ళింతగా చేసుకుని చూస్తూ.

"ఇక్కడినుంచి వీళ్లిలా అన్పిస్తే, అక్కడికివెడితే అసలు తిరిగివచ్చేటట్లుగా లేవుకానీ పద ఇంకా స్నానంచెయ్యాలి. గుడికివెళ్ళాలి" అని బలవంతాన కిందికి దింపాడు.

సముద్రం దగ్గరకు స్నానానికయితే వచ్చాడుకానీ సత్యమాత్రం దూరంగానే వుండిపోయింది. అసలక్కడ పెద్దగా జనాలులేరు. దూరంగా ఎవరో మార్వాడీజంట కాబోలు వున్నారు.

మోళి చాలా హుషారుగా వున్నాడు. తెరటాలజోరు మరింత ఎక్కువయి మనిషిని తోసేస్తోంది.

సత్యా! కమాన్" అని పిలిచాడు.

అమ్మో! నాకు భయం. నేను రాయిబాలు పడిపోతాను" అంది భయంగానే వెనక్కువెళ్ళి.

ఏయ్! నేనుండగా నీకు భయమేమిటి రా" అని బలవంతంగా నీళ్ళలోకి లాగాడు.

అక్కడంతా పెద్దపెద్ద రాళ్ళున్నాయి, ఓ రాయిని పట్టుకుని భయంగానే కూర్చుంది సత్య. అలలు తమంతతాము అమెను తడుపుతున్నాయేతప్ప తమమాత్రం ధైర్యంగా స్నానంచెయ్యలేకపోతోంది వీరిలో.

ఉధృతంగావచ్చే తెరటాలవేగానికి ఎదురువెళ్ళి తలవంచి తమాషాగా ఎగిరుతున్నారు మోళి.

చూడటానికి బాగుందికానీ లేస్తే పడిపోతానన్న భయంతో బెదురుచూపులతో అక్కడే కూర్చుండిపోయింది సత్య.

అమె చెయ్యిపట్టుకుని లేపాడు మోళి.

అదిగో తెరటంవస్తోంది తలవంచు మనమీదినుంచి పోతుంది అని తన్నూ తెరటానికి ఎదురుగా నిలబడ్డాడు తలవంచి

కానీ సత్యమాత్రం ఎవరో గబాల్న లోనినట్లయి కెవ్వున అరుస్తూ కింద పడింది. మోళి చెయ్యి విడవకపోవటంతో అతనుకూడా పడ్డాడు.

తడిబట్టలతో, సత్యలో స్నానంచెయ్యటం ఎంతో హాయిగా వుందరనికి కానీ అమెకుమాత్రం ఏడుపువచ్చింది అభిమానంతో.

(ఇంకా వుంది)

వార్ధక్యం !

మానవజీవితం నాలుగుదశలుగా విభజింపబడ్డది, బాల్య, కౌమార, యవ్వన, వార్ధక్యాలుగా!

తన ప్రమేయం ఏమాత్రం లేకుండానే తల్లిదండ్రుల అలనాపాలనలో బాల్యం ఇట్టే గడిచిపోతుంది. కౌమారంలోకి అడుగిడుతున్నప్పుడు. కోరికలు, ఆశలు, జీవితాన్ని గురించిన ఊహలు మొలకెత్తి మనిషిని ఉక్కిరుపు కుదుపుతాయి. ఆ అలలనుడినుంచి తేరుకోక ముందే యౌవ్వనం మనిషిమీద, మనసుమీద, పరిసరాలమీద, పరిస్థితులమీద ప్రభావం చూపుతుంది. మనిషిజీవితంలోఅతిప్రధానమైనది. ప్రమోదమైనదికూడా ఈదశే! జీవితంలో స్థిరపడడానికి, బాధ్యతలు పంచుకోవటానికి, వ్యక్తిత్వం పెంపొందించుకోవటానికి, భవిష్యత్తును బంగారుబాటగా మలుచుకోవటానికి. ముందు తరాలవారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దటానికి, సమసమాజ నిర్మాణానికి అండగా నిలవటానికి, వార్ధక్యాన్ని వరంగా మలుచుకోడానికి దోహదంచేసే ఈయౌవ్వన దశలో ఎక్కడ తప్పటడుగు వేసినా వార్ధక్యం వరంగాకాక శాపంగా మారుతుంది.

అరవైసంవత్సరాలు నిండిన సందర్భంలో షష్టిపూర్తి చేసుకోవటం అనే ఆచారంకూడా వున్నది. అనందర్భంలో జరిగే క్రతువులో ఇంతవరకు వీరికోసం జీవించావు. ఇకనుంచి అందరికోరకు బ్రతుకు. ఇంతవరకు చరువుబాధ్యతలతో అలసిపోయావు. ఇకనుంచి మానసిక, శారీరక విశ్రాంతిపొంది, ఇంతవరకు అనుభవించిన మంచిచెడ్డలు అందరికీ వివరించు. అన్నసందేశంకూడా వుంది. మరిఈనాడు చాలామంది వార్ధక్యాన్ని శాపంగా ఎందుకు భావిస్తున్నారు? అంటే. మానవిక పరిణతిలేక పోవటం అని గట్టిగా చెప్పవచ్చు.

చాలామంది పెద్దబాళ్ళు తమకూతుళ్లు, అల్లుళ్ళు - కొడుకులు-కోడళ్ళు తమ మాట వినటంలేదని, తమని చిన్నచూపు చూస్తున్నారని అనుకుంటారు. అనుకుని ఊరుకోక అవిషయాన్ని గురించే ఆలోచించి మనసు పాడుచేసుకుంటారు. ఇటువంటి సమయంలో తమ 'ఊహలు' ఆలోచనలు ఎలావుండేవని ఒక్కసారి నెమరువేసుకుంటే మనసు తేలికగా ఉంటుంది.

బాధ్యతలు తగ్గినవయసులో పాంపిక సమస్యలమీద మనసు మళ్ళించవచ్చు. సమాజసేవలో సేదతీరవచ్చు. ఆధ్యాత్మిక చింతలో కాలంగడపవచ్చు. ఆపదలో వున్నవారికి. ఆత్మీయులకు అండగా నిలబడవచ్చు.

అంతేకాదు అప్పటిదాకావున్న ఆలోచనలను. అలవాట్లనుకూడా కొంత మార్చుకోవాలి. కొంత వ్యాయామం. మితాహారం. శరీరకంగా ఆరోగ్యాన్ని ఇస్తే. గ్రంథపఠనం. దైవచింతన. మానవతన విశ్లేషం మొదలయినవి మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. తోటపని. గృహాలంకరణ, అహ్లాదాన్ని కలిగిస్తాయి. సాయంకాలంపూట అలా రెండు ఫర్లాంగులుదాటివచ్చేదాకా ఇంటిలో తీసుకువచ్చి పిల్లలకిస్తే బాళ్ళ మొహంలో విరిసే తృప్తి. అనందం వర్ణనాతీతం. అందులో పెద్దలకి భాగం వుంటుందికదా ! ఏది ఎప్పైనా మనసుకి వార్ధక్యం రానంతకాలం పెద్దతనం కాపంకాదు, పరమే !

— కొండముది రుక్మిణీదేవి

మారుతున్న కాలం

ఆర్యా, మనకు స్వాతంత్ర్య సిద్ధించి నాలుగు దశాబ్దాలు నిండుతున్న ఈ నాటికి, అప్పటికి మనదేశ ఆర్థిక సామాజిక, జీవితాలలో ఎంతో ఊహించలేనంత మార్పు కనిపిస్తుంది.

ఒకప్పుడు ఎంతో నాగరికత నిండిన వున్న నగరాలలో కేవలం ధనవంతులకే అందుబాటులో నున్న రేడియోలు ఈనాడు పల్లె పల్లెలా చిన్న పిల్లవాడికి ఆటవస్తువులుగా తయారయ్యాయి. ఒకప్పుడు విసదమేగాని కనడం జరగని టి.విలు, పెలిఫోన్లు, వగైరా వగైరా ఈనాడు పల్లెల్లో వీధికొకటేగా, పట్టణాలలో యింటికొకటిగా అవతరిస్తున్నాయి. రూపాయి విలువ అప్పుడు 16 అణాలు వుండే అరోజుల్లో లక్షరూపాయలకు పైగా విలువచేసే టి. వి. రూపాయి కేవలం 13 పైసలుగా మార్కెటరదిన ఈనాడు. కేవలం 3 వేలకే లభిస్తుంది. ఆనాడు అపురూపం, విలాస వస్తువులుగా వుండే వస్తువులు ఈనాడు సర్వసాధారణ అట వస్తువులైనాయి.

ఒకప్పుడు మోటారు సైకిల్ వుంటే అతనికి విమానం వున్నట్టే లెక్క. కాని ఈనాడు సైకిల్ బదులుగా ప్రతి యింటా ఏదో రకమైన మోటారు సైకిలు మనకు ప్రత్యక్షమవుతుంది.

ఇంతటి మార్పు మనకు ఆశ్చర్యం కలిగించదు. సర్వసాధారణంగా సహజంగా వుంది.

ఈనాడు ఆంధ్రదేశాన్ని పాలిస్తున్న తెలుగుదేశంనేత శ్రీ నందమూరి వారికి మాత్రం స్కూటర్లు- మోటారు సైకిల్ విలాస వస్తువులుగానే అనిపిస్తున్నాయి.

ఒకవైపు కేంద్ర ప్రభుత్వంవారు రేడియోలకు, టి. విలకు వార్షికపన్నులు పెద్ద మనకుతో పూర్తిగా తొలగించివారి విశాల హృదయాన్ని ప్రకటించగా. ఈ ప్రభుత్వము మాత్రం యింకా దశాబ్దాల వెనుకటి మనస్థత్వంతో ప్రజల స్థితిని పరికించడం చాల హాస్యాస్పదం.

జరుగుతున్న అభివృద్ధి. మెరుగైన మానవాళి జీవన సరళి, వారి భావవరంపర ఈనాటి ముఖ్యమంత్రిగారికి అంతు పట్టలేదనిపిస్తుంది.

కె. రామిరెడ్డి, కారదరామానివాస్, 4-2-16, కిమిబారివీధి, కాకినాడ-533 001

అయోమయ స్థితి

ఆర్యా, 1985 మార్చిలో 7వ తరగతి కామన్ పరీక్షలో తప్పిన విద్యార్థులు రేడియో ప్రకటన ప్రకారము, పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంతకాలతో నుపోయిన సర్టిఫికెట్లకు మాత్రము ఫీజు కట్టినారు.

కృష్ణాజిల్లా డి. ఇ. ఓ. గారు కంపార్టుమెంటు సర్టిఫికెట్లను పూర్తి చేసికొనుటకు అనుమతించి హాలుటిక్కెటు పంపియున్నారు. ఆ హాలు టిక్కెట్ల ఆధారంగా విద్యార్థులు వివిధ కేంద్రములలో పరీక్షలు వ్రాసియున్నారు.

వేసవి సెలవుల అనంతరము, పాఠశాలలు తెరచి సుమారు 40 రోజులైన పృటికిని, నేటి వరకు కంపార్టుమెంటు విద్యార్థుల రిజల్టుగాని, సర్టిఫికెట్లనుగాని కృష్ణాజిల్లా డి. ఇ. ఓ గారు విడుదల చేసి యుండలేదు.

వారిని కలియగా హైదరాబాద్ డైరక్టరుగారి ఆఫీసు నుండి ఉత్తరపులు రావలెనని చెప్పియున్నారు.

మొదటనే కంపార్టుమెంటు పద్ధతి ద్వారా పబ్లిక్షనును పూర్తి చేసికొనుటకు అనుమతించక పోయినచో అన్ని సబ్జెక్టులను వ్రాసియుండెడివాడు.

ఇది 7వ తరగతి కంపార్టుమెంటు విద్యార్థులకు తీరని నష్టము. ఇంకను పదిరోజులు గడిచిన పాఠశాలలలో చేర్చుకొందురను నమ్మకము కూడలేదు.

కాటూరువీరభద్రరావు. లిటిల్ ఫ్లవర్ సెంటర్, పెదకళ్ళేపల్లి కృష్ణా.

రిజర్వేషన్ల పెంపు

ఆర్యా. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల శాతమును 25 నుండి 44కు పెంచారు. కాని ఇదివరకులేని 12 వేల రూపాయల ఆదాయ పరిమితిని ఇవ్వడం విడిచిపెట్టారు. దీనివల్ల వెనుకబడిన తరగతుల వారికి ఆశించినంత ప్రయోజనము కలుగదు. సవరించిన ప్రకారం పాకీ పని వారికి కూడా సాలీనా ఆదాయము 12వేల రూపాయలకు మించిపోకుండు. దీనివల్ల ప్రభుత్వోద్యోగం కుటుంబాలకు ఇది ఏ విధంగాను వర్తించదు. అంటే కాబట్టి ఆదాయ పరిమితి వల్ల ఇదివరకటి 25 శాతం కూడా పర్తించక పోవడంవల్ల ఉద్యోగమే జీవనాధారము అయిన వారికి రిజర్వేషన్ల పెంపుదల తీరని కావం అవుతుంది. కావున ఆదాయ పరిమితిని 12 వేల నుండి 18 లేక 20 వేలకు పెంచవలసిన అవసరం ఎంతయినా యున్నది. ఈ విషయమును తిరిగి పరిశీలించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరుచున్నాను.

కడలి నరసింహ, కట్టుపాలెం, పయాపాలకొల్లు, 534 266.

ఉత్తరకాండ

-యమితుల పద్మనాభస్వామి

21వ సర్గ

జ్వాలామాలీ సతుశరః క్రత్వాదానుగతో రణే
మత్తో గుల్మాన్ ద్రుమాంశ్చాపి భస్మకృత్వా ప్రధావతి 43

వెంట రక్కసులు వస్తూఉండగా ఆ దివ్యబాణం మంటలమాలను సృష్టించి చెలరేగి ఆ చుట్టుప్రక్కలనున్న పొదలనూ చెట్లనూ బూడిదపెంటచేసి ముందుకి సర్వింది.

తేతస్య తేజసా దగ్ధాః సైన్యాపైవ తస్మృతు
రణే తస్మిన్నిపతితా మహేంద్రాణవ కేతవః 44

అలా ముందుకివచ్చిన పాశుపతాస్త్ర తేజస్సుకి యమునిసైన్యాలు నిలువునా కాలి ఇంద్రునిజెండాల్లాగా కిందపడ్డాయి.

తతస్తు సచివై స్సార్ధం రాక్షసోభీమ విక్రమః
ననాద సుమహానాదం కంపయన్నివ మేదినీమ్ 45

తరువాత భయంకర విక్రముడైన ఆ రాక్షసుడు మంత్రులతో కలిసి విజయసూచకంగా సింహనాదం చేశాడు. ఆ ధ్వనికి పృథివి గడగడవణకింది.

ఇది- 21- సర్గ

(సశేషం)

లేఖలు

ఒకటోసారికి ఎంకావాలి పాత్...
రెండోసారికి ఎంకావాలి... మూడోసారికి ఎంకావాలి పాత్
కొట్టేస్తున్నా.....
పరీక్షపాత్!! మీరు చెప్పిన్నన్న కొత్త సంవత్సరం. ఇంకకు ముందు చోటీ పాటుగ పాడేవాడు.....

దినఫలం

31-7-1986 గురువారం శక సం. 1908 - శ్రావణం 9

మేషం: ధనానికై జాపత్రయపడితే చాలదు. సత్రమమార్గాన సమయంలో కృషి చేయాలి, వ్యాపారమందు ఉత్తమ ఫలసాధనకు అవకాశం. కొందరకు ఉద్యోగాభ్యాసం మేలు.

వృషభం: వ్యాధి శ్రమకు గురి అవుతాడు, కొందరు ప్రయాణ సన్నాహాలు గావించి మానుకొంటారు, ఎంత యత్నించినా విద్యా పరిశ్రమలందు మేలు పొందజాలరు.

మిథునం: గ్రహించండి. ఏదో వ్రాశారనుకోక, శ్రమించండి తక్కువ ఫలితం అందుకో గలరు. సమయానికి డబ్బు అందటంతో చాల మందికి కొన్ని సమస్యలు తీరుతాయి.

కర్కాటకం: బంధువులో మిత్రులో యింటికి రావచ్చు. మీ కుటుంబ పరిస్థితులలో వారి జోక్యం హర్షనీయం గాదు. ఎంత గుట్టుగా వ్యవహారాలు ఉంచితే అంత మేలు.

సింహం: ప్రయాణం చేయాలని చాలమంది ప్రయత్నిస్తారు, కాని శాస్త్రీయంగా అవసరాయిట మంచిది. ఒక వేళ సాగితే ఏ కొందరకైనా యిబ్బంది తప్పదు. ముందుగా తెలిసికొంటే మేలేగా ?

కన్య: ఉత్తమ వలదాయకం. చాలమందికి చాలా కాలంగా వేధించే సమస్య తీరిపోతుంది. అపరిష్కృత వ్యవహారం కొందరకు సుముఖత చేకూర్చుతుంది.

తుల: చాల మందికి వర్తించే విషయమిది. ఇంకా పరిస్థితి యందు వికాసం లేదు. ఏదో చికాకు, గొడవలు, అనవసర శత్రుత్వం ఏర్పడవచ్చు. మరి జాగ్రత్త అవసరమేగా ! దనాదాయం లభ్యం

వృశ్చికం: దినాంతాన ఏదో అనుకూలతకు అస్కారం, చికాకు కలుగుతుంది. చాల మందికి లేదిపోని గొడవలకు అస్కారం ఉన్నతో మెలగాలి. అనుభవాల్తా గ్రహణంకొందరకు, తప్పించుకోలేంగా.

ధనుస్సు: ఉద్యోగరీత్యా మేలు, ఇది ఉద్యోగులకు అందరికి వర్తిస్తుంది దన విషయంలో యిబ్బంది లేదు. అప్పులివ్వ వలసిన అగత్యం కొందరకు ఏర్పడుతుంది.

మకరం: ధన విషయంలో, ఉత్సాహ విషయంలో, ఆదాయ విషయంలో రాజకీయంగా చాల మందికి అనుకూలం. ప్రతిభకు తగిన పారితోషికం లభ్యం.

కుంభం: నూతన మిత్రులు చేరుతారు. ఒకానొక విషయంలో మేలు పొందగలరు, వృత్తియందు చికాకులుంటాయి- మతిమరుపువలన డబ్బుపోగొట్టు కొంటారుజాగ్రహించండి. జాగ్రత్త అవసరమేగా !

మీనం: కార్యరంగాన మీ సాయం అపేక్షించేవారున్నారు బంధువులకు ధనసహాయం చేయకత



పాణికేశ్వరాలయం దోపిడి: దొంగ అరెస్ట్

నంద్యాల, జూలై 30:

ఇక్కడికి 20 కి. మీ. దూరంలోని పాణ్యంవద్ద గల శ్రీ పాణికేశ్వర స్వామి. రామాలయాలలో ఓడులు వుంటాయనే దురాశతో కొందరు దుండగులు త్రవ్వి, విగ్రహాలు పెకలించి ధ్వంసం చేశారు.

శ్రీ రామాలయంలోని సీతాదేవి విగ్రహానికి వున్న బంగారు తాళిబొట్టు, వట్టి చీరలు విన్న వస్తువులు దోచుకుపోయారు. శ్రీ పాణికేశ్వరాలయంలో శివలింగాన్ని బ్రద్దలుకొట్టి, క్రింది భాగంలో చువ్వలతో త్రవ్వారు. పార్వతి, వినాయక, కాలభైరవ విగ్రహాలను కూడా పెకలించి చెల్లా చెదరు చేశారు.

ఈ సందర్భంగా పోలీసులు దగ్గరలోని చెంచుగూడెం నివాసి రిక్కన్నను అనుమానించి విచారించారు. అతడు తన వేళాన్ని అంగీకరించాడని అతనివద్దనున్న దోపిడీ వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

అయితే ఒక్కడనివి యింత ప్రయత్నం చేయలేడని యింకా కొంతమంది యీ దోపిడీలో తోడ్పడ్డారని ప్రజలు భావిస్తున్నారు.

శ్రీ పాణికేశ్వరాలయాన్ని చోళుల కాలంలో నిర్మించారు. విజయనగర మహారాజు దీనిని పునరుద్ధరించారు. ప్రస్తుతం యీ ఆలయం దేవాదాయశాఖ అధీనంలో వుంది. పురాతన శాఖ యీ ఆలయ ప్రాంతాన్ని రక్షిత ప్రాంతంగా గుర్తించింది. ఈ ఆలయానికి సాలీనా రు 70 నుండి 80వేల ఆదాయం వస్తోందన్నారు.

అతి పురాతన దేవాలయాల పరిరక్షణకు భద్రతకు సరైన చర్యలు తీసుకోక పోవటం వల్ల యిటీవల కాలంలో విడుల కోసం దేవాలయ ధ్వంసం పెరిగిపోతోంది ఆదాయాన్ని లెక్కించుకుంటూ, వున్న హక్కుల్ని, అధికారాల్ని వూడగొడుతూ ప్రభుత్వం కనీస రక్షణ కల్పించటంలో కూడా విఫలమవుతోంది.

దేవాలయాల నిర్వహణ తదితర అంశాలలో మరింత మెరుగైన పరిస్థితులను కల్పించటానికి కమిషన్లు, సంఘాలు నియమించి నివేదికలు తయారుచేస్తే దేవాలయాలను తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి అతి పురాతన, చారిత్రక ప్రాధాన్యం వున్న దేవాలయాల భద్రత, రక్షణలపట్ల కనీస బాధ్యత కూడా లేదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇన్ని దోపిడీలు జరిగాక కూడా ప్రభుత్వం దేవాలయాల రక్షణ పట్ల నిర్లక్ష్యం వహించటాన్ని ఆస్తిక జనులు విమర్శిస్తున్నారు. (కం)

ఆరోగ్య కార్యకర్తలనుతిరిగినియమించాలి

అలూరు, జూలై 30

తొలగించబడిన సమాజ ఆరోగ్య కార్యకర్తలను వెంటనే తిరిగి తీసుకోవాలని కమ్మరచేడు హర్షగేరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసిన ఆరోగ్య కార్యకర్తలు ఈనెల 19న ఇక్కడ జరిగిన సమావేశంలో కేంద్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రికి విజ్ఞప్తి చేశారు.

కారణం లేకుండా సుమారు 42వేల మంది కార్యకర్తలను కేంద్ర ప్రభుత్వం తొలగించిందని కార్యకర్తలు ఆరోపించారు. దేశంలో సుమారు 4.32కోట్ల ఆరోగ్య కార్యకర్తల భవిష్యత్తు అంధకారంలో పడిందని వారు విమర్శించారు. 1982లో అప్పటి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి ఉత్తర్వు మేరకు రాష్ట్రంలో 42వేల మంది ఆరోగ్య కార్యకర్తల నియామకాలు జరిగాయి. రాష్ట్రంలో కార్యకర్తలు చురుగ్గాపనిచేసి ఆయా పిహెచ్‌సీలకి ఆపరేషన్ల సంఖ్య పెంచారని వారు అన్నారు.

నెలకు ఒక్కొక్క సమాజ ఆరోగ్య కార్యకర్తలకు రూ 50 ప్రకారం ఉపకార వేతనాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చేదని అంటే కూడా ఏడాదికి రెండు సార్లే బట్వాడా జరిగిందని కార్యకర్తలు తెలిపారు. గ్రామాలలో ప్రస్తుతం పరిస్థితి నానాటికీ దిగజారిందని రోగులకు సరైన వైద్యసౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. కార్యకర్తల్లో అనేక వేలమంది డిగ్రీ పుచ్చుకొన్నవారున్నారని సరైన విద్యార్హతకలిగిన ఆరోగ్య కార్యకర్తలను నియమించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రస్తుత అయోమయస్థితిలో రాష్ట్రవైద్య ఆరోగ్య మంత్రిత్వశాఖ చొరవ తీసుకొని ఆరోగ్య కార్యకర్తలను తిరిగి నియమించేందుకు కేంద్రంలో పోరాడాలని వారు కోరారు. రాష్ట్రంలో 42వేలమంది గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు అవసరమయితే రిలేనిరాహారదీక్షలు నిరసన ప్రదర్శనలు చేయడానికి సిద్ధంగా ఉండాలని సమావేశంలో కోరింది. సమావేశానికి 160మంది కార్యకర్తలు హాజరైనారు.

తడపర వ్యాధికి 10మంది పిల్లల బలి

అలూరు మండలంలోని పలు గ్రామాలలో తడపర వ్యాధి (తట్టు)సోకి 10మందిపిల్లలు మరణించారని వైద్యనిబ్బంది తెలిపారు.

తుంబళబీడులో 6 కడువళ్లో 3 హుళేబీడు గ్రామంలో 1 చొప్పున మరణాలు సంభవించాయని వారు తెలిపారు. ఈ వ్యాధి సోకిన పిల్లలను ప్రభుత్వ ఆసుపత్రులలో చేర్పించుకొంటున్నారు. వ్యాధి రోజురోజుకు తీవ్రంకావడంతో అనేక మంది పిల్లల తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఈ వ్యాధి ప్రతిగ్రామంలోను 20నుండి 40మంది పిల్లలకు సోకింది. వ్యాధీనివారోధక చర్యలు తీసుకొంటామని, కమ్మరచేడు హర్షగేరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు తెలిపారు.

తుంబలబీడు గ్రామంలో 8మంది పిల్లల పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. సుమారు 6గురు పిల్లలు నేడో రేపో మృతిచెందే ప్రమాదంలో ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదిలా ఉండగా ఈవ్యాధి నివారణకు గ్రామప్రజలు ఆదారంగా వస్తున్న సంప్రదాయాలను తిరిగి కోరుతున్నారు. అనేక గ్రామాలలో యల్లమ్మ, నుంతలమ్మ గ్రామదేవతలపూజలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వ్యాధిసోకినపిల్లలను వేపఆకు పరచి దానిపై పడుకోబెడతారు. ఇలా రెండువారాలుచేసి గ్రామదేవతలకు నైవేద్యాలు పెడితే వ్యాధి తగ్గుతుందని గ్రామస్థుల నమ్మకం. గతనెల నుంచి పలు గ్రామాలలో యదేచ్ఛగా చేస్తున్న వ్యాధి నివారణ మరింత ఉధృతం అవుతుందని వారు తమ ఆందోళన వ్యక్తం చేశారు. (కం)

★ ఎం.జి.ఆర్. పిలుపుపై అల్వా విమర్శ

మద్రాస్, జూలై 30:

తమ పార్టీ కార్యకర్తలుకత్తులు నిమకూర్చుకోవాలని తమిళనాడు ముఖ్యమంత్రి, ఎ.ఐ.డి.ఎం.కె. నాయకుడు శ్రీ ఎం.జి. రామచంద్రన్ పిలుపు విచిత్రాన్ని కేంద్రయువజన వ్యవహారాలు, క్రీడలు, మహిళాసంక్షేమశాఖల మంత్రి శ్రీమతి మార్గరెట్ అల్వా విమర్శించారు.

"అహింసావిద్దాంతాన్ని ప్రవచించిన మహాత్మాగాంధీ, రామరాజ నాదారాలు జన్మించిన భూమిలో యింత కంటే విచారకరమైన విషయం మరొకటి వుండదు' అని ఆమె రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సభలో అన్నారు. ఆమె అఖిల భారతమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూడాను.

ఎ. ఐ. డి. ఎం. కె. కార్యకర్తలు ఆయుధధారణ చేయటం వల్ల రాష్ట్రంలోని మహిళలకు ప్రమాదం ఏర్పడుతుందని కాంగ్రెస్ దానిని వ్యతిరేకించాలని ఆమె అన్నారు.

పార్టీ కార్యకర్తలు ప్రజల సానుభూతి కోల్పోవటం వల్లనో లేక ఎ.ఐ.డి.ఎం.కె. ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్షణలో నిర్వీర్యం కావటం వల్లనో శ్రీ ఎం.జి.ఆర్. యీ పిలుపు యిచ్చి వుంటారని ఆమె విమర్శించారు.

★ రు 1.34కోట్లవిలువైన పొముచర్మాల స్వాధీనం

బొంబాయి, జూలై 30:

సెంట్రల్ బొంబాయిలోని వాడి బందర్‌లోగల గూడ్సుయార్డులో రైల్వే పోలీసులు రు. 1.34 కోట్ల విలువైన పొముచర్మాలను స్వాధీనం చేసుకొన్నారు.

దక్షిణ భారతదేశంలోని ఒక చిన్న పట్టణంనుండి వచ్చిన 50 పెట్టెలలో పొము చర్మాలున్నాయని సమాచారం అందటంతో రైల్వే పోలీసు అధికారులు అతన్నిఠికంగా తనిఖీ చేశారు. ఈ పెట్టెలలో 27వేల పొము చర్మాలు వున్నాయని ఆప్రాంత పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ ఎన్.సి. సందగోయంకర్ తెలిపారు.

ఆకాశవాణి సర్టిఫికేట్

"శంకరులు రు10 లక్షల ఆస్తిపరుడు"!

"జగద్గురువు అది శంకరులు రు. 10 లక్షల ఆస్తివారుడు. ఆయన ఏక సంత్రగ్రాహి. ఆయనను తల్లి ఆశీర్వదించింది. ఆయన ఆస్తిని, తల్లిని జ్ఞాతులకు ఒప్పగించి సన్యసించాడు. వ్యాసుడు ఉపనిషత్తులు రచించాడు'

ఈ సూక్తులు ఏ పరీక్షలోనో అభ్యర్థులు చెప్పిన సమాధానాలుకావు. మోరే పార్శ్వ పుస్తకంలోనో దొర్లిన 'అలవాట్లు పొరపాట్లు' అనలేకాదు. కాక భారతీయ సంస్కృతీ చరిత్రను చక్రీకరించాలనే ఉద్దేశంతో యితడులు అల్లిన కథలు కావు.

29వ తేదీ రాత్రి 'ఆకాశవాణి' వారు ప్రసారంచేసిన 'జగద్గురు అది శంకరాచార్య' హరికథలో జాబులు వారిన 'చారిత్రక సత్యాలు' కథకులు శ్రీ ఎం. కోటయ్య భాగవతార్.

శంకరులు నదిలో తనను మొసలి పట్టుకున్నప్పుడు తల్లిలో యిలా అన్నారుట "తల్లీ! మనకు పదిలక్షల ఆస్తి వుంది. దానిని జ్ఞాతులకు యిచ్చేదాం. వారు నన్ను అప్యాయతగా, యోగ్యతగా చూస్తారు",

అయ్యా! ఇంతవరకూ ఎవరూ కనిపెట్టని "మహాసత్యాన్ని" యీ హరికథ రచయిత, కథకుడు లోకానికి ప్రసాదించారు. అది శంకరులు పదిలక్షల ఆస్తిపరుడు. "ఆకాశవాణి" వారికి పాపం? యిలాటివి పట్టవు. ప్రసారమయ్యే అంశాన్ని పరిశీలించాలన్న నిబంధనను పాటించారా? లేక పాటించిన దాని ఫలితమేనా ఇది?

"వ్యాసుడు రచించిన ఉపనిషత్తులను వ్యాఖ్యానం వ్రాయిలని గురువు శంకరులను ఆదేశించాడట.

అసలు నివయంవ్యాసుడు వేదరాశిని విభజించిన వాడే కాని వాటి రచయిత కాదు. ఉపనిషత్తులు వేరేవారివే.

ఇక "ఆశీర్వదించటం", 'ఏక సంత్రగ్రాహి" లాటిఉచ్చారణదోషాలు కుప్పలు కుప్పలుగా వెలువడ్డాయి ఆ హరికథకుడు నోట.

సంప్రదాయ పరిజ్ఞానం, విషయ వివేచన, విద్యారణ్యాది మఠ ప్రముఖుల రచనలలో పరిచయం లేని వారు శంకరులను వదలి వేయటం మంచిది.

ఇకముందైనా "ఆకాశవాణి"కి కళ్ళు, చెవులు మేలు కుంటాయని ఆశద్దాం: లేకపోతే మహా పురుషులు అందరూ "శ్రీ మద్రమారమణ గోవిందోహరి"

పోస్టల్ సేవింగ్స్ బాంకులో రు 2693 కోట్లు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28:

1975-76లో దేశంలోని పోస్టాఫీసు సేవింగ్స్ బాంకులలో రు. 1,363 కోట్లు మాత్రం ఉండగా, ఈ ఏడాది మార్చి నెలాఖరునాటికి డిపాజిట్ల మొత్తం రు. 2,693 కోట్లకు పెరిగినట్లు జాతీయ పొదుపు సంస్థ కమీషనర్ శ్రీ ఎస్. బి. లైన్ వెల్లడించారు.

జాతీయ పొదుపుసంస్థ 25 వ అఖిల భారతీయ పోస్టాఫీసు సేవింగ్స్ బాంకు బహుమతుల డ్రా ప్రప్రథమంగా హైదరాబాదులోని శ్రీ త్యాగరాయ గాన సభలో ఈ నెల 31 న జరుపుతున్నామనీ, ఆర్థిక మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ డ్రాను ప్రారంభిస్తారని శ్రీ లైన్ ఆదివారం పత్రికల వారికి చెప్పారు.

దేశంలోని 1 లక్ష 44 వేల పోస్టాఫీసుల్లో 4 కోట్ల సేవింగ్స్ అకౌంట్లు ఉన్నాయన్నారు ఈ ప్రాంతంలో పాల్గొనడానికి అకౌంటులో కనీస మొత్తం రు. 200లు ఉండాలి. అర్హులైన అకౌంట్లు దేశవ్యాప్తంగా 72.5 లక్షలు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో రు. 159 కోట్ల మొత్తంలో 16.89 లక్షలు అకౌంట్లు ఉండగా, అందులో డ్రాలో పాల్గొనే అర్హులైన వారు 2.6 లక్షలు మాత్రమే ఉన్నారు. దేశంలో ఉత్తర ప్రదేశ్‌లో 15.6 లక్షలు అకౌంట్లు ఉండి ప్రథమ స్థానంలో ఉన్నట్లు ఆయన చెప్పారు.

ఈ డ్రాలో 24 వేలపై చిలుకు మందికి బహుమతులు వస్తాయనీ, బహుమతుల మొత్తం రు. 32.25 లక్షలవరకు అవుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర చిన్న పొదుపు మొత్తాలకమీషనర్ శ్రీ ఎస్. కె. సూరాయ పర్యవేక్షణలో జంటనగరాలలోని ప్రముఖులు పర్యశ్రీ జనార్దనరెడ్డి, పి.హెచ్.రాజేంద్రప్రసాద్, పి.ఆర్.రావు, బి.జి. శాస్త్రి, శ్రీమతి జె.వి. పద్మలత, శ్రీమతి ఎ. విద్యారాణి, శ్రీమతి పోతంపల్లి కళావతిలతో కూడిన సంఘ సమక్షంలో డ్రా నిర్వహింపబడుతుంది. ఈ సంబంధిత జాతీయ పొదుపు కమీషనర్ పదవీరీత్యా పర్యవేక్షకుడుగా ఉంటారు.

అమెరికాకు విబంధ దేశాల హెచ్చరిక

బక్య రాజ్యసమితి, జూలై 30:

అలీన ఉద్యమ దేశాలు ద్వంద్వ ప్రమాణాలను అనుసరిస్తున్నాయని, నికరగ్వాపట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నాయని అమెరికా తీవ్రంగా విమర్శించింది.

సమితి భద్రతామండలిలో నికరగ్వాపై మంగళవారం రాత్రి అత్యవసర చర్చ ప్రారంభమయింది. అమెరికా రాయబారి జనరల్ వెర్నాన్ వాల్టర్స్ తన ప్రసంగంలో అలీన దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా ఏకమయ్యాయని దుయ్యబట్టారు.

నికరగ్వాకు మద్దతు యిస్తూ అలీనదేశాల సమన్వయ బ్యూరోజారీ చేసిన ప్రకటనపట్ల శ్రీ వాల్టర్స్ తీవ్ర అగ్రహం వెళ్లగక్కాడు.

సమితిలోని భారత రాయబారి, అలీన దేశాల సమన్వయ బ్యూరో అధ్యక్షుడు శ్రీ నటరాజన్ క్రిష్ణన్ అమెరికా అరోపణలను తిరస్కరించాడు. తమ ప్రకటన వంద అలీన దేశాల ఏకాభిప్రాయమని గుర్తు చేస్తూ, అమెరికా విమర్శ "నికరగ్వా విషయంలో ప్రపంచంలో ఏకాకిగా మారిపోయిన దేశం వెళ్లగ్రక్కిన క్రోధావేశం" అని అలీన దేశాల రాయబారులు, దౌత్యవేత్తలు ఖండించారు.

తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు దారులకు సహాయం చేస్తున్న అమెరికా విధానాలను నికరగ్వా అధ్యక్షుడు శ్రీ దేనియల్ ఒర్టేగా తీవ్రంగా ఖండించారు.

ప్రపంచ న్యాయస్థానం తీర్పుఅమలుకు తీర్మానానికి మద్దతుకోసం నికరగ్వా ప్రయత్నిస్తోంది. అయితే ఇంకాతీర్మానం రూపొందలేదు.

అయితే జనరల్ వాల్టర్స్ మాత్రం ప్రపంచ న్యాయస్థానం తీర్పును తాము అంగీకరించమని మరొకసారి ప్రకటించాడు.

అలీనదేశాల తరపున శ్రీ నటరాజన్ కృష్ణన్ ప్రసంగిస్తూ సెంట్రల్ అమెరికాలో పరిస్థితి నానాటికి దిగజారుతోందని అన్నారు. ఆప్రాంతంలోని నికరగ్వా, యితరదేశాలకు "బయటివారి జోక్యం, ఒత్తిడి" లేకుండా తమ రాజకీయ, ఆర్థిక విధానాలు రూపొందించుకునే హక్కువుందని భద్రతామండలి తీర్మానించటాన్ని అయన గుర్తు చేశారు. కాని యిటువంటి జరుగరానిపనులు జరగటమేకాక తీవ్ర తరమవుతున్నాయని అయన విమర్శించారు.

ప్రపంచ న్యాయస్థానం నికరగ్వా దాఖలు చేసిన కేసులో ప్రతివాదియైన అమెరికా సంప్రదాయక అంతర్జాతీయ చట్ట నిబంధనలఅనేకంగా ఉల్లంఘించిందని తీర్పు చెప్పిందని అయన అన్నారు.

వలసపాలననుండి విముక్తమైనదేశాలు యిటువంటి జోక్యం, దురాక్రమణసంఘటనలు జరిగినప్పుడల్లారమజోరాటంముగియలేదని గుర్తించాలని అయన అన్నారు.

తాము అమెరికాను అనుమానించటానికిగాక శాంతి, న్యాయంకోసం భద్రతా మండలికి వచ్చామని, ప్రపంచ న్యాయస్థానం తీర్పును పాటించకుండా తిరుగుబాటు దారులకు అమెరికా తోడ్పడి శేసైనిక ఉద్రిక్తత ఏర్పడి, అంతర్జాతీయ న్యాయవ్యవస్థకు భంగం ఏర్పడుతుందని నికరగ్వా అధ్యక్షుడు శ్రీ ఒర్టేగా విలేకరులతో అన్నారు. తమ హక్కును తాము కాపాడు కుంటామని అయన అన్నారు.

లంచం పట్టిన వైద్యుల అరెస్ట్

హైదరాబాద్, జూలై 30:

మెడికల్ లీవ్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు లంచం పుచ్చుకున్నారనే అరోపణలపై నెల్లూరులోని ఇ.ఎస్.ఐ. ఆస్పత్రికి చెందిన ఇద్దరు డాక్టర్లను అవినీతి నిరోధకశాఖ పట్టుకున్నది.

వీరిని అరెస్టుచేసి తర్వాత బెయిలుపై విడుదల చేశారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నది.

నెల్లూరు డాక్టర్ల సమ్మె విరమణ

నెల్లూరు, జూలై 30:

ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో నాలుగురోజులుగా సమ్మెచేస్తున్న వైద్యులు నర్సులు నేడు కలెక్టర్ ఇచ్చిన హామీని పురస్కరించుకొని తమ సమ్మెను రద్దు చేసుకున్నారు.

శస్త్ర చికిత్స అనంతరం ఒక కానిస్టేబుల్ చనిపోవడంలో, ఆయన భార్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు ఒక డాక్టరును ఇద్దరు నర్సులను అరెస్టు చేశారు.

అయితే అరెస్టయిన వారిపట్ల పోలీసుల అక్రమ ప్రవర్తనకు నిరసనగా ఇద్దరు పోలీసు అధికారుల సస్పెన్షన్‌ను కోరుతూ డాక్టర్లు, నర్సులు ఇక్కడి సమ్మెచేశారు.

రక్తదానం ద్వారా వినూత్న నిరసన

హైదరాబాద్, జూలై 30:

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల కోటాను పెంచినందుకు ఇక్కడి విద్యార్థులు వినూత్న పద్ధతిలో నిరసన తెలియచేశారు.

41 మంది విద్యార్థులు, 20 మంది విద్యార్థినులు తమ రక్తాన్ని దానం చేసి నిరసన తెలిపినట్లు రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన గాంధీ అస్పత్రి, కళాశాలల సంయుక్త కార్యాచరణ సమితి నేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

బందిపోట్లకు అయిదుగురి బలి

గ్వాలియర్, జూలై 30:

బందిపోట్ల తుపాకి గుళ్ళకు ఒక గ్రామ సర్పంచ్‌తోసహా అయిదుగురు బలి అయ్యారు. మరొకడు గాయపడ్డాడు.

ఈ సంఘటన మొరేనా జిల్లాలోని మెహ్రాగ్రామంలో జరిగింది.

25 మంది మృతి

దమాస్కస్, జూలై 30:

మస్లీంలు అధికంగా నివసించేపట్టణం దీరూట్‌లో ఒక కారు బాంబు ప్రేలి యింయిమంది 25 మంది మరణించగా, 184 మంది గాయపడ్డారు.

ఈ ప్రేలుడు వల్ల కనీసం 30 కార్లు, 20 దుకాణాలు ధ్వంసమయ్యాయి. దుకాణాల వద్ద వున్న కొనుగోలుదారులు, దుకాణదారులు అనేక మంది చనిపోయారు. పోయవారం నాడు తూర్పు దీరూట్‌లో కారుబాంబు ప్రేలి 30 మంది మరణించిన సంగతి తెలిసినదే.

నిజామాబాద్ విద్యార్థుల ఆందోళన

నిజామాబాద్, జూలై 30:

రిజర్వేషన్ల పెంపుకు నిరసనగా స్థానిక కళాశాల విద్యార్థులు, విద్యార్థినులు బుధవారంనాడు తరగతులు బహిష్కరించారు.

బాన్సువాడ విద్యార్థులు రెండవ రోజు కూడా తరగతులకు హాజరు కాలేదు.

కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి.

ఆగస్టు 1వ తేదీనుండి "స్పీడ్ పోస్టు" సర్వీసు

హైదరాబాద్, జూలై : 30

దేశంలోని ఏడు ముఖ్య పట్టణాలకు మధ్య రిజిస్టర్డు ఉత్తరాలు పార్సెళ్ళు బట్వాడాకు ఆగస్టు 1వ తేదీనుండి స్పీడ్ పోస్టు సర్వీసును ప్రవేశపెడుతున్నట్లు. ఆ పట్టణాలు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, హైదరాబాద్, బెంగుళూరు అహమ్మదాబాద్. ఈసర్వీసుకు మామూలు పోస్టేజి, రిజిస్ట్రేషను ఫీజుపై అదనపు స్పెషల్ ఫీజు చెల్లించాలి. అయితే కిలోలోపు పార్సెళ్ళకు రు. 20 లు. ఆ పైన ప్రతి 500 గ్రాములకు రు. 5 చొప్పున స్పెషల్‌ఫీజు చెల్లించాలి. అరకిలో మించి బరువుండే పార్సెళ్ళను తెరచి చూచేందుకు వీలుగా పాక్ చేసి సడుకులబిల్లును జతచేయాలి. ఈవిధంగా బుక్ చేసిన పార్సెళ్ళను మరునటి పనిదినాన బట్వాడా చేస్తారు. చేయలేకపోతే అదనపు డబ్బును తిరిగి ఇచ్చేస్తారు. ఈ పార్సెళ్ళ అడ్రస్సులతో పిన్‌కోడ్ నంబరును పిరీగా వ్రాయాలి. హైదరాబాదు జి. పి. ఓ నికింద్రాబాదు హైదరాబాదు హెడ్‌పోస్ట్ ఆఫీసు ఎయిర్‌పోర్టు సార్టింగ్ ఆఫీసు ఎయిర్‌పోర్టు స్టాటింగ్ ఆఫీసులలో యీ పార్సెళ్ళబుక్ చేస్తారు.

కొత్త జవుళి విధానం వల్ల చేనేత రంగానికి ఇబ్బందులు

న్యూఢిల్లీ, జూలై 30:

కొత్త జవుళి విధానం వల్ల చేనేత రంగంలో ప్రత్యేక సమస్యలేవీ ఉత్పన్నం కావని ప్రభుత్వం చేస్తున్న వాదాన్ని రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులుఖండించారు. ఈ విధానం చేనేత రంగానికి కొత్త ఇబ్బందులను తెచ్చిపెట్టినట్లు వారు తెల్పారు.

కొత్త జవుళి విధానం ప్రకటింపబడిన నాటినుండి చేనేతరంగం ఎదుర్కొంటున్న సమస్యలపై శ్రీ అశ్వినీకుమార్ మరో 14 మంది లేవదీసిన సావధాన తీర్మానంపై శ్రీ జగదంబి ప్రసాద్‌యాదవ్ (బి.జె.పి) చర్చను ప్రారంభిస్తూ కొత్త విధానం చేనేత రంగాన్ని దెబ్బతీస్తూ మరమగ్గాలు, జవుళిమిల్లురంగాలకుమేలు చేస్తున్నదని విమర్శించారు.

కొత్త విధానంపల్ల, ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల 1984_1985లో చేనేత రంగంలో ఉత్పత్తి 351.40 కోట్ల మీటర్లు, ఎగుమతులు రు 348 కోట్లు ఉండగా 1985-86లో అది 368 కోట్ల మీటర్లకు, ఎగుమతులు రు 361 కోట్లకు పెరిగాయని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థుల పరీక్షల బహిష్కరణ

నంద్యాల, జూలై 29

నవ సంఘర్షణ సమితి పిలుపు మేరకు స్థానిక పాలిటెక్నిక్ విద్యార్థులు విన్న ప్రారంభమైన డిప్లమా పరీక్షలను బహిష్కరించారు. రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమానికి స్థానిక విద్యార్థులు పూర్తి మద్దతు యిస్తున్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు మద్దతుగా ప్రభుత్వ ప్రయివేటు కాలేజీల విద్యార్థులు కూడా తరగతులు బహిష్కరించి ఉరేగింపులో పాల్గొన్నారు.

ఆగస్టు రెండో తేదీనుంచి నిరవధిక సమ్మె చేయడానికి అన్ని కాలేజీల విద్యార్థులు సంసిద్ధ వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలను బహిష్కరించిన పాలిటెక్నిక్ విద్యార్థులను స్థానిక పాలిటెక్నిక్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ పుల్లయ్య అభినందించారు. (కం)

మహిళా నేరస్తుల పునరావాసం

న్యూఢిల్లీ, జూలై 30:

మహిళా నేరస్తుల పునరావాసం గురించి పరిశీలించేందుకు కేంద్రం ఒక కమిటీని నియమించినట్లు మానవాభ్యుదయ శాఖ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు రాజ్యసభలో చెప్పారు.

విచారణసంఘంచట్టసవరణబిల్లుఆమోదం

న్యూఢిల్లీ, జూలై 30:

దేశభద్రత, ప్రజాశ్రేయస్సు కారణాలపై ఒక విచారణ సంఘం నివేదికలను బయట పెట్టకుండా వుండేందుకు అధికారాన్ని కోరే విచారణ సంఘం సవరణ బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

ప్రతిపక్షాలవారు గట్టిగా ఈ బిల్లును ప్రతిఘటించారు.

అంతకుముందు అన్నా డి. ఎం. కె. వేణన్ కాన్పరెన్సు. ముస్లిం లీగ్ సభ్యులు తప్ప తక్కిన ప్రతిపక్షాల వారంతా సభనుండి వాకౌట్ జరిపారు.

జనతాబృందం నాయకుడు ప్రొఫెసరు దండావతే అర్థరాత్రివ్యతిరేకంగా ప్రతిపాదించినతీర్మానాన్నిసభ తిరస్కరించింది. వాంతో వాకౌట్ జరిగింది.

బిల్లును వోటింగ్‌కు పెట్టగానే ప్రతిపక్ష సభ్యులంతా సభలోకి తిరిగి ప్రవేశించి బిల్లును గట్టిగా వ్యతిరేకించారు.

వాకౌట్‌కు నాయకత్వం వహిస్తూ శ్రీ దండావతే 'ఈ బిల్లు అన్యాయం, ప్రజాస్వామ్య వ్యతిరేకం. అందుకే నిరసనగా మేము వాకౌట్ జరుపుతున్నాము' అన్నారు.

బిల్లుపై రెండు రోజులుజరిగిన చర్చకు అంతరంగిక భద్రతాశాఖ సహాయమంత్రి శ్రీపి చిదంబరం సమాధానమిస్తూ, ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా ఈ బిల్లు అవసరమైందన్నారు.

తక్కర్ కమిషన్ రెండు నివేదికలను రహస్యంగా వుంచడమే ఈ బిల్లును తేవడంలోని ప్రభుత్వ ఉద్దేశమన్న విమర్శకు సమాధానమిస్తూ బిల్లును తేవడానికి కారణాలు వున్నాయని మంత్రి అన్నారు.

(శ్రీమతి గాంధి హత్యా పరిస్థితులను గురించి తక్కర్ కమిషన్ విచారణ జరిపింది.

ప్రభుత్వం బాగా పరిశీలించిన తర్వాత తక్కర్ కమిషన్ నివేదికలను ప్రచురించడం శ్రేయస్కరంకాదనే నిర్ణయానికి వచ్చిందని అసలు చట్టంలోని 4 5 60 సబ్‌సెక్షన్‌లను సవరించడానికి నిర్ణయించిందని ఆయన చెప్పారు.

తక్కర్‌కమిషన్‌నివేదికలనుసభముందు వుంచరాదని నిర్ణయిస్తూ తన మంత్రిత్వశాఖ జారీచేసిన నోటిఫికేషన్ ఆమోదించవలసిందిగా కోరుతూ దేశీయాంగ మంత్రి శ్రీ బూటాసింగ్ ప్రతిపాదించిన చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ నోటిమాటగా ఆమోదించింది.

క్షీరోత్పత్తి పెంపుకు 4 సహకార సంఘాలు

హైదరాబాదు, జూలై 30

రాష్ట్రంలో వచ్చే ఆరునెలల కాలంలో మరో నాలుగు సహకార సంఘాలను నిర్వహించాలని రాష్ట్ర పాడి సమాఖ్య యోచిస్తున్నది. ఇప్పటికే ఏడు సహకార సంఘాలను సమాఖ్య నిర్వహిస్తున్నది.

1990 నాటికి రోజువారీ పాల ఉత్పత్తిని 49 లక్షల లీటర్లకు పెంచాలనీ, 9 లక్షల కుటుంబాలను 5100 గ్రామ పాడి సహకార సంఘాలుగా ఏర్పరచాలని కూడా సమాఖ్యయోచిస్తున్నది. దీనికి రూ. 58 కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనావేయడం జరిగింది.

శ్రీ జి.సింగోలనీ నాయకత్వంలో బరోసా లక్ష్యసంఘం ప్రపంచబ్యాంకు బృందాలు ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావును నేడు ఆయన నివాసంలో కలిసి చర్చలు జరిపాయి. పాలువెల్లువ పథకం అమలును సమీక్షించేందుకు ఈ బృందాలు రాష్ట్రంలో పర్యటిస్తున్నాయి.

పాడిపరిశ్రమలో అధునాతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు.

పాలను ఎక్కువ మొత్తంలో ఇచ్చే జాతిపశువులని సంతతిని అభివృద్ధి చేసేందుకు నాగార్జునసాగర్ ఆనకట్ట సమీపంలో 4 వేల ఎకరాల స్థలంలో ఒక కేంద్రాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రాష్ట్రంలో పేదల ఆర్థిక జీవన ప్రమాణాన్ని వారి పోషక ప్రమాణాలను పెంచగ పరచడంలో పాటు పాల ఉత్పత్తిని భారీ ఎత్తున చేపట్టడానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా బరోవ ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఎగుమతి దారులకు పరపతిపై వడ్డీరేట్లు తగ్గింపు

ఎగుమతులను ప్రోత్సహించే ప్రధాన దర్యగా ఎగుమతిదారులకు యిచ్చే పరపతిపై వడ్డీరేట్లు 2.5 శాతం తగ్గించారు

సినిమా వార్తలు

ఉషాకిరణ్ మూవీస్ "కారుదిద్దిన కాపురం"లో రాజేంద్ర ప్రసాద్

'కారు' వద్దన్న అల్లుళ్ళు!

దీపావళి పండగకు కూతుళ్ళని, అల్లుళ్ళని రిమ్మని ఆహ్వానించడానికి పెద్ద అల్లుడు ఇంటికి పోను చేశాడు. ఇంజనీరు రాఘవరావు. అల్లుడుకూతురు ఇద్దరూ వస్తామని హామీ ఇచ్చారు. సంతోషంగా పోను పెట్టబోతూ రాఘవరావు ఒకక్షణం ఆగి అల్లుడితో "కారు పంపమంటావా?" మర్యాదకోసం అడిగాడు.

కారుపేరెత్తగానే కంగారుపడిపోయిన మన్మథరావు గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. గతమంతా ఫ్లాష్‌బ్యాక్‌లాగా ఒక్కసారి మనసులో గిర్రున తిరిగింది. బెంబేలెత్తిపోతూ తడబడుతూ 'కారొద్దు రైల్లో వస్తాం' అని తప్పించుకున్నాడు. రెండో చియ్యపురాలుకికూడా పోనుచేసి పండక్కి రమ్మని ఆహ్వానించాడు. వాళ్ళు కూడా రావడానికి ఒప్పుకున్నారు, కాని కారు పేరెత్తగానే జాలకారిపోయి బండిలోనే వస్తామన్నారు. అయితే చిన్నకూతురు మరుగున ఇంటికి మాత్రం స్వయంగా వెళ్ళి ఆహ్వానించి వచ్చాడు రాఘవరావు. అతని దగ్గర మాత్రం కాదు ప్రసక్తిరాలేదు. అతను ఖంగారుపడలేదు. ఎలాగైతేనేం పండుగ వచ్చింది. కూతుళ్ళు అల్లుళ్ళు వచ్చారు. ఇల్లు కళకళలాడుతూనే వుంది కాని కారు గురించి మాత్రం ఎవ్వరూ పట్టించుకోలేదు. అయితే పండుగ అయిపోయిన తర్వాత మాత్రం మన్మథరావుకి మెదుపులాంటి ఆలోచన మనసులో మెదిలింది. ఆ కారుని తాను వాడుకున్నాడు. రెండోఅల్లుడి తల్లి వాడుకున్నది. ఇకమిగిలిన దల్లా మూడోఅల్లుడు దేవిడ్. ఆ కారునితనికిస్తించి భార్యకు రోజూ భోజనం కార్లో తీసుకెళ్ళి ఏర్పాటు చేయించాలనుకున్నాడు.

విజానికి.ఆస్తిపాస్తుల మీద,హోదాలు. అంతస్తుల మీద ధ్యాసలేని దేవిడ్ కార్లో అయినా కూడా మన్మథరావు అతన్ని గట్టిగా బలవంతం పెట్టి చూశాడు. ఒక దశలో ఇంతమంది చెపుతున్నా కాదనలేక ఒప్పుకోక తప్పలేదు దేవిడ్‌కు. అసేం చిత్రమోకాని, ఇంతమందిని యాతన పెట్టిన ఆ కారు దేవిడ్‌కు ఎటువంటి నష్టము, కష్టమూ కల్గించలేదు. ఈ కాపు చేసే చిత్ర విచిత్రాలలో రహస్యం ఏమిటి? దేవిడ్‌లో వున్న ప్రత్యేకత ఏమిటి? ఓనర్‌కే తప్ప అందరికి హాని చేసే గుణపాఠం చెప్పే ఈ కారు దేవిడ్‌ను ఏం చేయకపోవడం ఆశ్చర్యంగా లేదూ? ఈ కారు చరిత్ర కొంతవరకు విన్నవారికి కూడా పూర్తిగా తెలుసుకోవాలన్న కూతూహలం కలగడం సహజం. అందుకే తప్పక చూడవలంటున్నాడు. ఉషా కిరణ్‌మూవీస్ వ్యంగ్య హాస్యరస గోపురం 'కారుదిద్దిన కాపురం' చిత్రాన్ని.

రాజేంద్ర ప్రసాద్, పవిత్ర, నూతన్ ప్రసాద్, రమాప్రభ, చేదు. శ్రీలక్ష్మి. నగేష్, కమలాకర్, శ్రీ మమత. శ్రీశైలజ, వై. విజయ, సంగీత, మాడా, కల్పనా రాయ్, డిస్కోశాంతి, విద్యాసాగర్ నటీనటవర్గం.

సాంకేతిక వర్గం: పాటలు-వేటూరి సుందరరామమూర్తి. సంగీతం- సత్యం, ఛాయాగ్రహణం - నవకాంత్. కళ-భాస్కరరాజు. కూర్పు - గౌతంరాజు. నృత్యాలుశివసుబ్రహ్మణ్యంనిర్మాణ,నిర్వహణఅట్లూరిరామారావు. నిర్మాత రామోజీరావు. కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: డి. వి. నరసరాజు. విడుదల-మయూరి. డి. కె. ఎం.

"ఈ ప్రశ్నకు బదులేది"లో జయచిత్ర.

రాఘవ చిత్రంలో రాజధాని రంగస్థల నటులు 40 మంది

ప్రతాప్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ వారి 'ఈ ప్రశ్నకు బదులేది' సెప్టెంబరులో విడుదల కాగలదని నిర్మాత రాఘవ హైదరాబాదులో ఒక గోష్ఠిలో తెలిపాడు. నూతన దర్శకుడు ఆదిత్య యీ చిత్రం ద్వారా పరిచయం అవుతున్నారని చెప్పాడు.

నగరంలో వివిధ రంగస్థల నటులలో దాదాపు 40 మందికి యీ చిత్రంలో అవకాశం యిస్తున్నాము. సుభాష్, గోపి, ఆనే సంగీత దర్శకులు పరిచయం అవుతున్నారు. సి.నా.రె. నాలుగు పాటలు వ్రాశారు.

ప్రముఖ నటి జయచిత్ర చాలాకాలానికి మళ్ళీ యీ చిత్రంలో ఒక వినూత్నమయిన పాత్ర పోషించింది. ఇంకా ప్రాణశేఖర్, అరుణ, పూర్ణిమ, లక్ష్మీషా పద్మలత, మాస్టర్ సందీప్, బేబి పతిమ వున్నారు. పాటలన్నీ ప్రతాప్, రికార్డింగు థియేటరులోనే రికార్డయ్యాయి. చిత్రానికి కథ ఆదిత్య వ్రాయగా, జీడిగుంట రామచంద్రమూర్తి సంభాషణలు రచించాడు. చిత్రం ప్యాచ్‌వర్కు మినహా చిత్రీకరణ ముగిసింది.

భారీ జానపదచిత్రం "సింహాసన్"

పద్మాలయా స్టూడియోస్ బానరుపై హీరో కృష్ణ దర్శకత్వం వహించి నిర్మించిన భారీ హిందీజానపద చిత్రం 'సింహాసన్'లో కథపేలవంగావున్నా ఉత్తమ సాంకేతిక విలువలతో చక్కని నృత్యాలు పాటలతో ప్రేక్షకులను ఆకట్టుకొంటుంది.

రెండు ఇరుగుపొరుగు రాజ్యాల సింహాసన వారసులను తొలగించి అధికారం చేజిక్కించుకోవాలని కుట్రలు పన్నే దుర్మార్గుల్ని. గాంధారదేశ సేనాధిపతి విక్రమ్‌సింగ్ ఎదుర్కొని వారి కుట్రలను భగ్నంచేసి ఇరురాజ్యాల వారసులను సింహాసనం ఎక్కించడం ముఖ్యకథాంశంగా వుంటుంది. దానికితోడు గాంధార యువరాణి అలకనందతో విక్రమసింగ్ ప్రణయం. అవంతీ యువరాజు ఆదిత్య వర్ధనునికి అడవిలో పెరిగిన వివశకన్య చందనగంధితో ప్రేమ వ్యవహారం. అవంతీ రాజగుదున్న గాంధారమంత్రి తమ కుమారులను సింహాసనం ఎక్కించడానికి పన్నే కుట్రలు ఉపకథలుగా చేరాయి.

భారీబడ్జెట్ 70 ఎం. ఎం. స్టీరియోఫోనిక్ సౌండ్ సిస్టంలో నిర్మించిన యీ భారీ జానపదవర్ణ చిత్రంలో వి.ఎస్.ఆర్. స్వామి చిత్రీకరణ ఒక ప్రత్యేక ఆకర్షణ బప్పిలహరి సంగీతం జనరంజకంగా వుంది. కేదార్‌ఖాన్ సంభాషణలు. ఇందీవర్ పాటలు సమకూర్చారు, కృష్ణ యీ చిత్రాన్ని నిర్మించి దర్శకత్వం వహించడంతోపాటు స్క్రీన్‌ప్లే, రచన, ఎడిటింగ్ బాధ్యతలు కూడా నిర్వహించారు.

జితేంద్ర, జయప్రద, మందాకిని, రాధ, ప్రాణ్, అంజాద్‌ఖాన్, శక్తికపూర్, దా. శ్రీరాంలగు, సహిదా రెహమాన్‌లు ముఖ్య తారాగణంగాగల ఈ చిత్రంలో కొందరు ప్రసిద్ధ తెలుగునటులు అతిథి పాత్రలు పోషించారు.

పద్మాలయా స్టూడియోస్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా యీ చిత్రం ఇంటనగరాలలో వెంకటరమణ, కపుల్, లంబా, సూపర్ మిలన్, పారెన్ రాజాడిలక్స్, కనుల్, మీరా, షమా థియేటర్లలో విడుదలయ్యింది.

(ఎన్.వి.ఆర్.)

"అరుణకిరణం" చర్చాగోష్ఠి

నేటి సమాజంలో అలుముకున్న చీకట్లను తొలగించడానికి విద్యావంతులు నిస్వార్థసేవకు పూనుకోవాలని "అరుణ కిరణం"పై జరిగిన చర్చాగోష్ఠిలో పలువురు మేధావులు సూచించారు. సమాజాన్ని ఉత్తేజపరచి వెలుగుబాటలో పయనించాలనే సందేశంతో ఉత్తమచిత్రాన్ని నిర్మించిన నిర్మాతలు దర్శకుడు రచయితలను వక్తలు అభినందించారు.

సభకు శ్రీమతి అరుణావ్యాస్ అధ్యక్షత వహించారు. సార్వత్రిక విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ సి.నారాయణ రెడ్డి ప్రముఖ రచయిత్రులు డా॥ నాయని కృష్ణకుమారి డా॥ సి. ఆనందరామం రచయిత డా॥ ముదిగొండశివప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యుడు శ్రీ కోటపున్నయ్య సభా సమ్రాట్ శ్రీ కె.వి.భాస్కరరావు. చలనచిత్ర నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి శ్రీమతి అరుణావ్యాస్ చిత్రంలోని పందే

విజయవంతమైన 2వ వారం

సంగం ఎ/సి హైదరాబాద్ 2-15 6-00 9-00
అజంతా విక్రాంతి ఎ/సి సికింద్రాబాద్ ఎ/సి కాంబాగ్ ఉ. 11-30 గంటలకు
శీష్‌మహల్ అమీర్‌పేట మ. 12 గంటలకు
నవీన్ వరంగల్ వినోదా ఖమ్మం
రాజరాజేంద్ర నిజామాబాద్ శ్రీనివాస మిర్యాలగూడ
రామాటాకీస్ జగిత్యాల
రేపటి నుండి
బాలకృష్ణ ఎ/సి కరీంనగర్
నటరాజ్ కరీంనగర్ (ఉదయం ఆటలు)

అడ్వాన్స్ బుకింగ్ :- అన్నిథియేటర్లలో ప్రతిఆటకు 1గంటముందుగా ఇవ్వబడును.
—జగపతి పిక్చర్స్ - ఫోన్ 821698

రేపే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

రేపటి నుండి ఆదివారంవరకు రోజూ 4 ఆటలు

సుభాష్ ఎ/సి-మహీరాబాదు 11-00
షా థియేటర్ ఎ/సి-HMT రోడ్ 2-00 6-00
రామచంద్ర ఎ/సి-మల్కాజిగిరి 9-00
చిత్రాణి థియేటర్ ఎ/సి-సికిందరాబాదు 11-45
వెంకటాద్రి 70ఎంఎం ఎ/సి-దిల్‌సుఖ్‌నగర్ 2-45 6.45
శీష్‌మహల్ అమీర్‌పేట 9-45
షామ్ థియేటర్ ఎ/సి-కైరతాబాద్ 11-15 2-15 6-00 9-00

4-8-86 సోమవారంనుండి శ్రీనివాస 35mm ఎ/సి-నారాయణగూడ (ఉ ఆటలు)
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి-హైదరాబాద్ రోజూ ఉ. 10-30 గం.కు ఒక్కవారం మాత్రమే
శ్రీనివాస ఎ/సి- రామచంద్రాపురం 12-00 3-00 7-00 10-00
కాకతీయ 35mm ఎ/సి-వరంగల్ (ఉదయం ఆటలు)
రాధిక ఎ/సి-వరంగల్
శ్రీదేవి ఎ/సి-హనుమకొండ

అడ్వాన్సుబుకింగ్: సుభాష్, షామ్ థియేటర్లలో రోజూ ఉ. 11 గం. నుండి 1 గం.వరకు & సా. 4 గం. నుండి 5 గం.వరకు ఇవ్వబడుతున్నది.
— శ్రీ సాయిరాం పిలింస్

నేడే చూడండి నేడే చూడండి

రోజు 3 ఆటలు



దీపక్ మహల్ ఎ/సి హైదరాబాద్ ప్రశాంత్ ఎ/సి సికింద్రాబాద్ అమరావతి 70mm ఎ/సి కైరతాబాద్
శ్రీరమణ 70 ఎం ఎం ఎ/సి అంబర్‌పేట
షా థియేటర్ ఎ/సి H.M.T. రోడ్ 2-00 6-00 9-00
శ్రీదేవి ఎ/సి చిలకలగూడ 2-45
వెంకటాద్రి 70mm ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 6-45
రామ్‌థియేటర్ లాలాపేట 9-30
జ్యోతి ఎ/సి.రామచంద్రాపురం 12-15 3-15 7-00 10-00
సీతారామ ఎ/సి-వరంగల్ వెంకటాద్రి ఎ/సి వరంగల్ అశోక్ టాకీస్ హనుమకొండ
సుందర్ ఎ/సి ఖమ్మం అన్నపూర్ణ ఎ/సి ఖమ్మం
—గోపీకృష్ణ పిలిం

నేడే బ్రహ్మాండమైన విడుదల

ఉదయం ఆటతో ప్రారంభం

నేటి నుండి 3 వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

దేవి 70mm ఎ/సి-హైదరాబాదు 11-00 2-15 6-00 9-00
మీరా ఎ/సి-కైరతాబాద్ 2-15 6-00 9-00
ప్యారడైజ్ సికింద్రాబాదు 11-00 2-15 6-00 9-00
నవరంగ్ ఎ/సి-హైదరాబాదు 11-45 3-00 6-45 9-45
సత్యం 70mm అమీర్‌పేట 11-45 3-00 6-45 9-45
రాధిక కాప్రా 11-45 3-00 6-45 9-45
కుమార్ 70mm ఎ/సి కాచిగూడ (రోజూ2ఆటలు ఉ.10-30 గం. & మ.1-30గం.)
శ్రీదేవి ఎ/సి చిలకలగూడ (రోజూ ఉ. 10గం.కు)
జెమిని ఎ/సి-వరంగల్
విజయ ఎ/సి-హనుమకొండ
లలితమహల్ ఎ/సి-నిజామాబాదు
రోజ్ టాకీస్ కరీంనగర్
—పద్మాలయ పిలింస్ రిలీజ్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

విజయవంతమైన 6 వ వారం

సంధ్య 70mm ఎ/సి-హైదరాబాద్ 2-30 6-00 9-00
రాజేశ్వర్ ఎ/సి సికింద్రాబాద్ 2-30 6-00 9-00
షాలిమార్ 70 mm ఎ/సి కింగ్‌కోఠి ఉదయం 11-30 గం.
కాకతీయ 70mm ఎ/సి వరంగల్లు
సత్యం 70 mm ఎ/సి ఖమ్మం
విజయ నిజామాబాద్
లక్ష్మీటాకీస్ సూర్యాపేట
మోతీమహల్ సంగారెడ్డి
అన్నపూర్ణ జగిత్యాల
లక్ష్మీమహల్ తాండూరు
—గోపీకృష్ణ పిలిం

నేడే చూడండి! నేడే చూడండి!

విజయవంతమైన 5 వ వారం

గమనిక : ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమాన్ని రేపు ఉదయం వివిధ భారతి వాణిజ్య ప్రసారవిభాగం నుండి విని ఆనందించగలరు.

సందమూరి జయకృష్ణ సమర్పణ రామకృష్ణ సినీ స్టూడియోస్

తారకరామ హైదరాబాద్ 2-30 6-15 9-30
మనోహర్ సికింద్రాబాద్ 2-15 6-30 9-30
రామయ్య చిత్రమందిర్ వరంగల్
కిన్నెరసాని ఖమ్మం
శ్రీనివాస జగిత్యాల
సటరాజ్ నిజామాబాద్
శ్రీనివాస థియేటర్ సిద్ధిపేట
పూర్ణపిక్చర్ ప్యాలెస్ కొత్తగూడెం
శ్రీవెంకటేశ్వరడీలక్స్ కరీంనగర్

అడ్వాన్స్ బుకింగ్ : తారకరామ థియేటర్లలో ప్రతిరోజు ఉదయం ఉ. 11 గం. నుండి మ. 12 గం. వరకు & సా. 4 గం. నుండి 5 గం. వరకు. ఇవ్వబడును.
— రామకృష్ణ రిలీజ్

విజయవంతమైన 6 వ వారం!

"బంగారుగాజులు" ప్రత్యేక బహుమతి !!

సంధ్య 35ఎంఎంలో "ఆది దంపతులు" ప్రేక్షకులకు ప్రతి అదివారంతో అంతమయ్యే వారములోని టిక్కెట్ల నుండి డ్రా తీసి ఆ డ్రాలో గెలుపొందిన టిక్కెట్టుగలవారికి దర్శకరత్న శ్రీ దాసరి నారాయణరావు గారి ద్వారా జత "బంగారు గాజులు" బహుమతి ప్రదానము చేయబడును. ఈ డ్రా ప్రతివారం జరుగును ప్రేక్షకులు తమ టిక్కెట్ కౌంటర్‌పాయిల్స్ జాగ్రత్త చేసుకొనగలరు.

గమనిక :- 28-7-86న జరుపబడిన 3 వ డ్రా నందు 21-7-86 సోమవారం మొదటి ఆటనందు రు.5/- ల క్లాసునందు అమ్మబడిన టిక్కెట్ నెం. 41972 కు బహుమతి వచ్చినదిగాన ఈ టిక్కెట్ నెంబరు గలవారు వెంటనే సంధ్య 35 ఎంఎం మేనేజరు గారిని సంప్రదించగలరు.



సంధ్య 35ఎంఎం ఎ/సి-హైదరాబాద్ 2-15 6-00 9-00
ప్రశాంత్ ఎ/సి-సికింద్రాబాద్ ఉదయం 11-30 గం.
సీతారామ ఎ/సి-వరంగల్లు (ఉదయం ఆటలు)
సుందర్ ఎ/సి ఖమ్మం (ఉదయం ఆటలు)
— పిలిం పిలింస్